# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

మంగళవారం, ఆగస్టు 13, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## అమెరికాలో చదువు..
## ఆగస్టు 16న హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్ ఫెయిర్

చెన్నై: ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాలనుకొనే భారతీయ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచేందుకు అక్కడ విశ్వవిద్యాలయాలు సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో ఎడ్యుకేషన్ ఫెయిర్‌లను నిర్వహించనున్నాయి. ఆగస్టు 16వ తేదీ నుంచి 26వరకు వీటిని నిర్వహిస్తున్నట్లు అమెరికా రాయబార ప్రాంతీయ కార్యాలయం వెల్లడించింది. అగ్రరాజ్యంలో ఉన్నత చదువుల కోసం అవసరమైన సమగ్ర సమాచారాన్ని తెలియజేసేందుకు ఎడ్యుకేషన్‌యూఎస్‌ఏ పేరుతో అమెరికా ప్రభుత్వం ఓ కార్యక్రమం చేపడుతోంది. ఇందులో భాగంగా

- మిగతా 2వ పేజీలో



# తెలంగాణలో మెగా కారు టెస్టింగ్ కేంద్రం

## సీఎం రేవంత్‌తో భేటీలో హ్యుందాయ్ సంసిద్ధత



సియోల్: దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంట్లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలు సహా అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సదుపాయం ఉండేలా ప్రణాళికలు రచిస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని విస్తరించాలని హ్యుందాయ్ తెలిపింది. భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హ్యుందాయ్ ప్రతినిధులు సీఎం రేవంత్ బృందానికి తెలిపారు.

హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్‌ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో తెలంగాణలో వ్యాపారం చేసేందుకు హెచ్‌ఎంఐఈ వంటి అత్యుత్తమ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇది ప్రత్యక్షంగా,

- మిగతా 2వ పేజీలో

# మన వర్సిటీల ర్యాంకులు ఏటేటా కిందికి



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని విద్యా సంస్థలు నానాటికీ తీసికట్టుగా తయారయ్యాయి. వాటి జాతీయ ర్యాంకులు పెరగకపోగా... ఏటేటా పడిపోతున్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం స్థానం ఓవరాల్, యూనివర్సిటీల విభాగంలో మరింత దిగజారింది. అయితే, ఈసారి కొత్తగా ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విభాగంలో ఓయూ ఆరో స్థానంలో నిలవడం కొంత ఊరట కలిగించే అంశం. ఇంజినీరింగ్ విద్యాసంస్థల విభాగంలో జేఎన్‌టీయూహెచ్ ర్యాంకు పడిపోగా, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఐఐటీ హైదరాబాద్, డీమ్డ్ వర్సిటీగా ఉన్న హైదరాబాద్ ట్రిపుల్‌ఐటీలు తమ ర్యాంకులను మెరుగుపరచుకున్నాయి. ఎన్‌ఐటీ వరంగల్ తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈసారి ఆ సంస్థ మేనేజ్‌మెంట్ విభాగంలో మొదటి వంద ర్యాంకుల్లో నిలవడం విశేషం. అదే సమయంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ) ఓవరాల్, విశ్వవిద్యాలయాల విభాగాల్లో పడిపోయింది. ఫార్మసీ విద్యలో గత రెండేళ్లుగా తొలి స్థానంలో నిలుస్తున్న హైదరాబాద్ నైపర్... ఈసారి రెండుకు పడిపోయింది. కేంద్ర విద్యాశాఖ... నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్-2024 (ఎన్‌ఐఆర్‌ఎఫ్) ర్యాంకులను సోమవారం విడుదల చేసింది. వాటిలో ఓయూ ఓవరాల్ విభాగంలో 64 నుంచి 70కి, వర్సిటీల విభాగంలో 36 నుంచి 43కి పడిపోయింది. ఇంజినీరింగ్ విభాగంలో జేఎన్‌టీయూహెచ్ స్థానం 83 నుంచి 88వ స్థానానికి దిగజారింది. కేంద్రం తొమ్మిదేళ్లుగా ర్యాంకింగ్‌లు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారి కూడా దీనిపై సమీక్షించలేదు.

### మరికొన్ని ముఖ్యాంశాలివీ...

తొలి 50 పరిశోధనా సంస్థల్లో ఐఐటీ హైదరాబాద్ 15, హెచ్‌సీయూ 28 స్థానాల్లో నిలిచాయి.

- మిగతా 2వ పేజీలో



# బఫర్ జోన్‌లో నిర్మాణాలంటేనే భయపడే స్థితి తీసుకొస్తాం

## హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్: నగరంలో ఆక్రమణలకు సంబంధించి ప్రజల నుంచి వందల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దశలవారీగా హైడ్రా పనిచేస్తుందని చెప్పారు. మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకుంటామన్నారు. రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని తెలిపారు. మూడో దశలో చెరువుల పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునరుజ్జీవం కల్పిస్తామన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు కలిపి 400కు పైగా ఉన్నాయన్నారు. ఎన్‌ఆర్‌ఎస్‌సీ నివేదిక ప్రకారం 44 ఏళ్లలో చాలా చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. చాలా చెరువులు 60 శాతం, కొన్ని చెరువులు 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. వీటిని అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. త్వరలో హైడ్రాకు ప్రభుత్వం పెద్దఎత్తున సిబ్బందిని సమకూరుస్తుందని వివరించారు.

- మిగతా 2వ పేజీలో

# తుంగభద్రతపై తీవ్ర నిర్లక్ష్యం!

**అధ్యయనాలు తప్ప ఆచరణ లేదు**

**కేంద్ర సంస్థల సిఫార్సులనూ పట్టించుకోని వైనం**



హైదరాబాద్: తుంగభద్ర ప్రాజెక్టు... ఐదు జిల్లాల వరదాయని. దీనికింద కర్ణాటకలోని రాయచూరు, కొప్పల్, బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, అనంతపురం జిల్లాల్లో కలిపి 12 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. దీంతోపాటు కేసీ కాలువకు పది టీఎంసీలు, ఆర్డీఎస్‌కు 6.9 టీఎంసీలు సరఫరా చేయాల్సి ఉంది. పలు పట్టణాలు, పరిశ్రమల నీటి అవసరాలకూ ఈ ప్రాజెక్టే ఆధారం. ఇంత కీలకమైన ఆనకట్ట నిర్వహణ, భద్రత చర్యలపై నాలుగేళ్ల క్రితమే నివేదిక సిద్ధమైనా అడుగు ముందుకుపడలేదు. డ్యాం పునరావాస అభివృద్ధి ప్రాజెక్టు(డీఆర్‌ఐపీ) కింద తుంగభద్రను కేంద్రం ఎంపిక చేసినా కార్యాచరణ ప్రారంభం కాలేదు. నిపుణుల కమిటీ సిఫార్సులూ అమలవలేదు. ఫలితంగా రెండు రోజుల క్రితం ఒక గేటు కొట్టుకుపోయింది.

### గేట్ల జీవితకాలం 45 సంవత్సరాలు

తుంగభద్ర ప్రాజెక్టులో మొదటిసారిగా 1953లో పూర్తిస్థాయిలో నింపారు. కాంక్రీటు ఆనకట్ట జీవితకాలం వందేళ్లు ఉంటుందని, గేట్ల జీవితకాలం మాత్రం 45 సంవత్సరాలని నిపుణులు తెలిపారు. డ్యాం వినియోగంలోకి వచ్చి ఏడు దశాబ్దాలైంది. అప్పటి నీటి ప్రవాహానికి అనుగుణంగానే ఆనకట్టను నిర్మించారు. స్పిల్‌వే ద్వారా వదలాల్సిన వరద పరిమాణాన్ని ఖరారు చేశారు. ఈ 70 సంవత్సరాల లెక్కలు పరిశీలిస్తే నదిలో గరిష్ఠ వరద నీటి ప్రవాహం పెరిగింది. అందుకనుగుణంగా స్పిల్‌వే సామర్థ్యాలనూ పెంచాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర జల్‌శక్తి శాఖ ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టిన డీఆర్‌ఐపీ రెండో దశలో 'తుంగభద్ర'ను చేర్చింది. డ్యాం కుడి, ఎడమవైపుల భద్రతకు, స్పిల్‌వే, గేట్ల పటిష్ఠానికి చేపట్టాల్సిన పనులను సవివరంగా పేర్కొంటూ 2020 నవంబరులో నివేదిక తయారైంది.

# కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేం..

**ఆమె దుర్బలమైన మహిళ కాదని హైకోర్టు పేర్కొంది**

**ప్రతివాదుల వాదన విన్న తర్వాతే నిర్ణయం**

**బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**

**తదుపరి విచారణ ఈ నెల 20కి వాయిదా**



న్యూఢిల్లీ, ఆగస్టు 12: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సోమవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రతివాదుల వాదనలు వినకుండా మధ్యంతర ఉపశమనం కల్పించలేమని స్పష్టం చేసింది. ఈడీ, సీబీఐ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆమె ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు.

దీనిపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్‌రోహత్గీ, విక్రమ్‌చౌదరితోపాటు మోహిత్‌రావు హాజరయ్యారు. తొలుత ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసులో కవిత గత ఐదు నెలల నుంచి

- మిగతా 2వ పేజీలో



# ఈ సర్కారుతో తల్లిదండ్రులకు గర్భశోకం

**విద్యాసంస్థల్లో లోటుపాట్లపై అధ్యయన కమిటీ**

**పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం**

**చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను సర్కారు ఆదుకోవాలి: కేటీఆర్**

ఎల్లారెడ్డిపేట: 'నా కుమారుడు చనిపోయాడు. మరొకరికి నాలా గుండెకోత కలగకుండా చూడాలి' అని ఆ తల్లి చెప్పిన మాటల్లో నుంచే తాను ఒక నిర్ణయం తీసుకున్నానని.. భారాస తరఫున గురుకులాల మాజీ కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. రాబోయే నాలుగైదు రోజుల్లో సాధ్యమైనన్ని విద్యాసంస్థలు తిరిగి, అక్కడ ఉన్న లోపాలు, సమస్యలపై నివేదికలు తయారు చేసి, నిష్పక్షపాతంగా ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఎడమల అనిరుధ్ అస్వస్థతకు గురై ఇటీవల మృతి చెందాడు. రాజన్న సిరిసిల్ల

- మిగతా 2వ పేజీలో



# చైనా ఆదేశాలతోనే రాహుల్ మౌనం

**బంగ్లా హిందువులపై దాడుల గురించి**

**అందుకే ఆయన స్పందించట్లేదు**

**దేశాన్ని కులాల పేరుతో విభజించే కుట్ర**

**కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి బండి ఫైర్**

2లో

కరీంనగర్, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై రాహుల్ గాంధీ నోరు విప్పకపోవడానికి ఆయనకు చైనా నుంచి వచ్చిన ఆదేశాలే కారణమని, చైనా ఆలోచనలను రాహుల్ భారత్‌లో అమలు చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో కరీంనగర్‌లో హర్ ఘర్ తిరంగా యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ..

# తెలంగాణలో మెగా కారు టెస్టింగ్ కేంద్రం

- మొదటిపేజీ తరువాయి

పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం కొరియాకు చేరుకొని అక్కడ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. కొరియా పర్యటనలో భాగంగా బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని కోరారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచస్థాయి కంపెనీలకు అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు.

యంగాన్ కార్పొరేషన్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరించారు. సీఎం పిలుపునకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. అంతకముందు కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన ఎల్.ఎస్.గ్రూపు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ప్రఖ్యాత ఎల్‌జీ గ్రూపు వ్యవస్థాపకులైన ఎల్.ఎస్. గ్రూపు కుటుంబాన్ని కలవడంతోనే కొరియా పర్యటన ప్రారంభం కావడంపై సీఎం హర్షం తెలిపారు. ఎలక్ట్రిక్ కేబుల్స్, బ్యాటరీల తయారీ, గ్యాస్, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు ఎల్‌ఎస్ గ్రూపు ఆసక్తి కనబరుస్తోంది.




### సియోల్‌లో సీఎం రేవంత్.. ఎల్‌ఎస్ గ్రూప్ ఛైర్మన్‌తో భేటీ

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు దక్షిణ కొరియాలోని సియోల్ చేరుకున్న ఆయన.. వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతున్నారు.. ఇందులో భాగంగా ఆయన ఎల్‌ఎస్ (ఎల్‌జీ) గ్రూప్ ఛైర్మన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్‌ఎస్ గ్రూప్ బృందం అంగీకరించింది. మరోవైపు కొరియా టెక్స్‌టైల్ పరిశ్రమ సమాఖ్యతో సీఎం రేవంత్‌రెడ్డి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కొరియా పెట్టుబడులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు ఎనిమిది రోజుల పాటు అమెరికాలో సీఎం జరిపిన పర్యటన విజయవంతమైందని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం నిర్వహించిన సమీక్ష సమావేశాల ఫలితంగా.. 19 కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో రూ.31,532 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా వాణిజ్య సంస్థలతో సమావేశమైందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, విద్యుత్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే దిశగా పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.

## అమెరికాలో చదువు.. ఆగస్టు 16న హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్ ఫెయిర్

- మొదటిపేజీ తరువాయి

ఆగస్టు 16న హైదరాబాద్‌లో, 17న చెన్నైతోపాటు బెంగళూరు, కోల్‌కతా, అహ్మదాబాద్, పుణె, ముంబయి, ఢిల్లీ నగరాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెన్నైలోని కాన్సులేట్ జనరల్ వెల్లడించారు.

డిగ్రీ, పీజీ, డాక్టరేట్ ప్రోగ్రామ్‌లలో అడ్మిషన్ కోసం చూసే విద్యార్థుల కోసం అమెరికాకు చెందిన దాదాపు 80కిపైగా యూనివర్సిటీలు, కాలేజీల ప్రతినిధులు ఈ ఫెయిర్‌లలో అందుబాటులో ఉంటారని చెన్నై కాన్సులేట్ ఓ ప్రకటనలో వెల్లడించింది. వీటికి ప్రవేశం ఉచితమని, రిజిస్ట్రేషన్ మాత్రం తప్పనిసరిగా చేసుకోవాలని సూచించింది. మరింత సమాచారం, రిజిస్ట్రేషన్ కోసం https://bit.ly/EdUSAFair24Emb వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపింది.

## మన వర్సిటీల ర్యాంకులు ఏటేటా కిందికి

- మొదటిపేజీ తరువాయి

వైద్య విభాగంలో తొలి 50లో ఉస్మానియా వైద్య కళాశాల 48వ స్థానాన్ని దక్కించుకుంది. దంత వైద్య కళాశాలల్లో హైదరాబాద్‌లోని ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ 40వ స్థానంలో నిలిచింది.

న్యాయ విద్య కళాశాలల్లో నల్సార్ 3వ, ఇక్ఫాయ్ 36వ స్థానాలను పొందాయి.

వ్యవసాయ, సంబంధిత కళాశాలల్లో తొలి 40 స్థానాలను ప్రకటించగా జయశంకర్ వర్సిటీ 37వ స్థానంలో నిలిచింది.

ఇన్నోవేషన్ విభాగంలో తొలి పది విద్యాసంస్థల్లో ఐఐటీ హైదరాబాద్ 3వ స్థానాన్ని సొంతం చేసుకుంది. కళాశాలల విభాగంలో తొలి 100 స్థానాల్లో ఒక్క కళాశాలకూ స్థానం లభించలేదు. ఇంజినీరింగ్ విద్యా సంస్థల విభాగంలో ఓయూ, గోకరాజు, మహీంద్ర వర్సిటీలు 101–150 పరిధిలో, వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి, అనురాగ్, విజ్ఞాన్, సీబీఐటీ, సీవీఆర్, ఏరోనాటికల్, ఉర్దూ వర్సిటీ, వర్ధమాన్ కళాశాలలు 151–200 పరిధిలో నిలిచాయి.

## బఫర్ జోన్‌లో నిర్మాణాలంటేనే భయపడే స్థితి తీసుకొస్తాం

- మొదటిపేజీ తరువాయి

“హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీసు స్టేషన్ ఏర్పాటవుతుంది. 2,500 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధి ఉంది. గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్ధరిస్తాం. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయి. అవకాశవాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయి. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమథనం చేస్తాం. పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తాం. నందగిరి హిల్స్ సొసైటీతో మాకు ఎలాంటి ఒప్పందం లేదు. చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టాలంటేనే భయపడే స్థితికి తీసుకొస్తాం” అని రంగనాథ్ తెలిపారు.

## ఈ సర్కారుతో తల్లిదండ్రులకు గర్భశోకం

- మొదటిపేజీ తరువాయి

జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లో బాధిత కుటుంబాన్ని సోమవారం కేటీఆర్ పరామర్శించారు. తల్లిదండ్రులు ప్రియాంక, కృష్ణారెడ్డిలను ఓదార్చారు. రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. బాలుడి తల్లికి హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

### అధికారులు వసతి గృహాలను దత్తత తీసుకోవాలి

అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ “పెద్దాపూర్ గురుకులంలో అపరిశుభ్ర వాతావరణం వల్ల పాములు చొరబడగా ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడటం, మరొకరు చావుబతుకుల నడుమ కొట్టుమిట్టాడుతుండటం దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు ఎంతోమంది తల్లుల కడుపుకోతకు కారణమవుతున్నాయి. ఎనిమిది నెలల వ్యవధిలో 36 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారు. సుమారు 500 మంది విద్యార్థులు ఆసుపత్రులపాలయ్యారు. మృతి చెందిన 36 మంది విద్యార్థుల కుటుంబాలను మానవతాదృక్పథంతో ఆదుకోవాలి. బాధిత కుటుంబాల్లోని వారికి ఉద్యోగాలు ఇవ్వాలి. వసతి గృహాల్లో ఆహారంపై ప్రత్యేక దృష్టిసారించాలి. సంక్షేమ వసతి గృహాలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసేలా ఆదేసించాలి” అని కేటీఆర్ కోరారు.

### 8 నెలల్లో వ్యవసాయం విధ్వంసం: కేటీఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే వ్యవసాయం విధ్వంసమైందని కేటీఆర్ ఒక ప్రకటనలో విమర్శించారు. “కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సాగు విస్తీర్ణం ఈ ఏడాది ఒక్కసారిగా దాదాపు 15.30 లక్షల ఎకరాలు ఎందుకు తగ్గిందని ఆక్షేపించారు. కోల్‌కతాలోని వైద్యకళాశాలలో శిక్షణ వైద్యురాలి హత్యాచార ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేటీఆర్ మరో ప్రకటనలో తెలిపారు.

## చైనా ఆదేశాలతోనే రాహుల్ మౌనం

- మొదటిపేజీ తరువాయి

సంజయ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు ఆ మహనీయుల ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు పాటు పడాలన్న సంకల్పంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

నెహ్రూ కుటుంబానికి రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాంగ్రెస్ నేతలు తెరమరుగు చేస్తున్నారని సంజయ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలన్న డిమాండ్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కుల, మత ప్రాంతాల పేరుతో ప్రజలను చీల్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. నెహ్రూ అనాలోచిత విధానాల వల్ల దేశ విభజన గాయాలు ఇంకా వెంటాడుతున్నాయని చెప్పారు.

ఆర్టికల్ 370 పేరుతో కశ్మీర్‌ను దేశంలో అంతర్భాగం కాకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తే.. ప్రధాని మోదీ ఆ ఆర్టికల్‌ను రద్దు చేసి కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని నిరూపించారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కాంగ్రెస్ కోసం కాదని, రాజ్యాంగ ఫలాలు నెహ్రూ కుటుంబం కోసం మాత్రమే కోసమే కాదని, దేశంలో ప్రతీ ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందాలని సంజయ్ అభిప్రాయపడ్డారు.



## ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా పర్యాటక ప్రగతి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### మంత్రులు జూపల్లి, పొంగులేటి, తుమ్మలతో కలిసి ఖమ్మం జిల్లా పర్యటన

ఖమ్మం కమాన్‌బజార్, నేలకొండపల్లి: ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం... ఖమ్మం ఖిల్లా, నేలకొండపల్లి బౌద్ధస్తూపం, కిన్నెరసాని ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు భట్టి, తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి సోమవారం ఖమ్మం ఖిల్లాను సందర్శించారు. అనంతరం విలేకరులతో భట్టి మాట్లాడుతూ... “పర్యాటక మంత్రి జూపల్లి అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేల సమన్వయంతో పర్యాటక ప్రగతికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధికి అనేక వనరులున్నాయన్నారు. ఖిల్లాపై రోప్‌వే కావాలని మంత్రి తుమ్మల కోరారు” అని వెల్లడించారు. వ్యవసాయ మంత్రి తుమ్మల మాట్లాడుతూ... పాలేరు నుంచి పర్ణశాల వరకు పర్యాటక అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తక్కువ జనాభా ఉన్న దేశాలు పర్యాటకంగా ఎంతో అభివృద్ధి సాధించాయని, తెలంగాణలోనూ అలాంటి అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వేకు రూ.30 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటకులు సందర్శించేలా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి హామీ ఇచ్చారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిలతో కలిసి నేలకొండపల్లిలోని బౌద్ధ మహాస్తూపాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఇక్కడ బౌద్ధ పర్వదినాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని ప్రాజెక్టును మంత్రి జూపల్లి సందర్శించి, పర్యాటక ప్రదేశాల ప్రతిపాదనలను పరిశీలించారు.

## కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేం..

- మొదటిపేజీ తరువాయి

జైలులోనే ఉన్నారని తెలిపారు. దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ ఇప్పటికే ఛార్జిషీట్లు దాఖలు చేశాయని ?వెల్లడించారు. ఇదే కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలు వరుసగా మధ్యంతర, సాధారణ బెయిల్ పొందారని వివరించారు. సెక్షన్ 45 ప్రకారం ఓ మహిళగా కవితకు బెయిల్ ఇవ్వాలని కోరారు.

జస్టిస్ బీఆర్ గవాయి స్పందిస్తూ.. ‘కవిత బాగా చదువుకున్న మహిళ, రాజకీయ వేత్త’ అని అన్నారు. దీనికి ముకుల్ రోహత్గీ బదిలిస్తూ.. కవిత మాజీ పార్లమెంట్ సభ్యురాలని తెలిపారు. మరోసారి ధర్మాసనం జోక్యం చేసుకుని.. ఏది ఏమైనప్పటికీ కవిత “దుర్బలమైన” మహిళ కాదని హైకోర్టు పేర్కొన్న అంశాన్ని గుర్తు చేశారు. కవిత పిటిషన్లపై దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐకి నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. మళ్లీ ముకుల్ రోహత్గీ కలుగజేసుకుని అప్పటి వరకు కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. దర్యాప్తు సంస్థల వాదనలు విన్న తర్వాతే నిర్ణయం వెల్లడిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.

## ఎస్సీ గురుకుల సీవోఈల్లోని సబ్జెక్టు నిపుణుల చాక్‌డౌన్

### రెండు నెలలుగా వేతనాలివ్వడం లేదని నిరసన

హైదరాబాద్: రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎంసెట్, నీట్, ఐఐటీ సీట్ల కోసం శిక్షణ అందిస్తున్న సీనియర్ ఫ్యాకల్టీ, సీనియర్ సబ్జెక్టు అసోసియేట్లు రెండు నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలో 38 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ)లను ఎస్సీ గురుకుల సొసైటీ ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాల్లో రెగ్యులర్ విద్యాబోధనతో పాటు ప్రవేశ పరీక్షలపై పాఠశాల విద్యాశాఖ తరపున ఫౌండేషన్ కోర్సులు అందిస్తున్నారు. వీటిని బోధించేందుకు సబ్జెక్టు నిపుణులను సీనియర్ ఫ్యాకల్టీ, సబ్జెక్టు అసోసియేట్లుగా సొసైటీ నియమించింది. వారికి గౌరవ వేతనాలను చెల్లిస్తోంది. ఈ సిబ్బంది నియామకాన్ని ప్రభుత్వం ఏటా పొడిగిస్తోంది. ఎస్సీ సంక్షేమ శాఖలోనూ 231 మంది సేవలు పొడిగించేందుకు ప్రభుత్వం అనుమతించింది. అయితే వీరికి రెండు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. దీనిపై పొరుగుసేవల కింద పనిచేస్తున్న ఈ సబ్జెక్టు నిపుణులు ఇప్పటికే సొసైటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.



## 16న ఉప రాష్ట్రపతి రాక.. ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్: భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఈ నెల 16న రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ మేరకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎ.శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఉప రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి అధికారులతో సీఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఉప రాష్ట్రపతి 17న ఉదయం దిల్లీకి తిరుగు ప్రయాణమయ్యేంతవరకు సంబంధిత విభాగాల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. సమావేశంలో డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ‘హర్ ఘర్ తిరంగా’లో ప్రతిఒక్కరూ పాల్గొనాలి

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు

బర్కత్‌పుర: స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతిఒక్కరూ తమ ఇళ్లపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ బర్కత్‌పుర భూమన్నలేన్‌లోని తన ఇంటిపై సతీమణి కావ్యారెడ్డితో కలిసి ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని కొనసాగించేందుకు అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాలు తిరంగా ర్యాలీలను నిర్వహించి ప్రజల్లో ఉత్సాహం నింపాలన్నారు. దేశ సమైక్యతను కాపాడుకునే ఈ వేడుకల్లో అన్నివర్గాలు పాలుపంచుకోవాలని కోరారు. 9న ప్రారంభమైన ఈ వేడుకలు 15 వరకు కొనసాగుతాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



# పంద్రాగస్టును ఘనంగా నిర్వహించుకోవాలి

### జిల్లా అధికారులకు ఆదేశాలు

### కలెక్టర్ శశాంక



రంగారెడ్డిజిల్లా/ఇబ్రహీంపట్నం: ఆగస్టు12 (వాయిస్ టుడే) ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వి.ఐ.పిలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వేదికను అందంగా అలంకరించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ. కృష్ణరెడ్డి,జిల్లా అధికారులు , పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### సీఎం సహాయనిది పేద ప్రజలకు మేలు

### సిపిఎం మండల కమిటీ సభ్యులు విగ్నేష్

ఇబ్రహీంపట్నం: ఆగస్టు12 (వాయిస్ టుడే) సీఎం సహాయనిది పేద ప్రజలకు వరంలాంటిదని సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కమిటీ సభ్యులు విగ్నేష్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కప్పపహాడ్ గ్రామానికి చెందిన ఉడుతల మంగమ్మ (60,000), దేవరకొండ నరసింహ (23000)కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితులు బాగాలేక మెరుగైన వైద్యం కొరకు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ఆపద సమయంలో లబ్ధి చేకూరే విధంగా సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎంఆర్ఎఫ్ పథకం చెక్కులు రావడానికి సహకరించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ప్రభుదాస్, సురేష్, మాజీ వార్డు సభ్యులు రాజశేఖర్, గోపి, భాను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీగా విదేశీ కంపెనీల పెట్టుబడులు

### ప్రజా పాలనలో ప్రజలకు మేలు

### నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

### ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

### మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి దొంతరమోని రాజు



ఇబ్రహీంపట్నం: ఆగస్టు12 (వాయిస్ టుడే) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విధంగా పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకొని ఇక్కడి యువతకు దాదాపు 30వేల ఉద్యోగాల కల్పనకై శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొంతరమోని రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పదేలలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగుతుందని, ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు అమెరికా, దక్షిణ కొరియా లాంటి దేశాలలో ఉన్న ఎన్నారైలతో చర్చించి రాష్ట్రంలో పెట్టుబడును పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలపడంతో పలు కంపెనీలు అంగీకారం తెలిపాయి. దీంతో యువతకు ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే అవకాశం వచ్చిందని తెలిపారు. యువతకు భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు సృష్టించే విధంగా ముందుకు సాగుతారని, మన రాష్ట్రంలో నిరుద్యోగం నిర్మూలనకు నిరంతర పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు.

## ఏ.బి.వి. ఫౌండేషన్ ద్వారా సి.పి.ఎల్ లాక్కోటియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిల్లలకు జాతీయ జెండాలు పంపిణీ



అంబర్ పేట:- ఆగస్టు 12బీ( వాయిస్ టూ డే) ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు, 76వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని హర్ హర్ ఘర్ తిరంగా అభ్యాన్ లో భాగంగా అంబర్పేట్ లో యశ్వంత్ ఆధ్వర్యంలో ఏ.బి.వి. ఫౌండేషన్ ద్వారా సి.పి.ఎల్ లాక్కోటియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిల్లలకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. కావ్య కిషన్ రెడ్డి మరియు గౌతమ్ రావు పాల్గొని జాతీయ జెండాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుశీలమ్మ, మరియు బిజెపి సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్ ,నాగభూషణం, బిక్షపతి, నవీన్ రెడ్డి, దయాకర్ యాదవ్, కృష్ణ ముదిరాజ్ ,యాదగిరి, భాస్కర్ గౌడ్, పెంటం రాజు, వెంకటేష్, తిరుపతి గుప్తా, రాజు నేత, ఎస్ఎస్ రెడ్డి, అజయ్ ,కిషోర్,జగన్ యాదవ్ పాల్గొన్నారు.

## ఉప్పల్ నల్లచెరువును కబ్జాల నుంచి కాపాడండి

### హైడ్రా కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్‌లోని నల్లచెరువు మూడు వైపులా కబ్జాకు గురయిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని నల్లచెరువును కాపాడాలని కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పరమేశ్వర్‌రెడ్డి సోమవారం కలిసి ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలపై వినతిపత్రం అందచేశారు. చెరువు పరిరక్షణకు తగు చర్యలు వెంటనే తీసుకోవాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. నల్లచెరువును పూర్తి స్థాయిలో ఏనాడు ప్రభుత్వ సంస్థలు సర్వే చేయలేదన్నారు. ఒకప్పుడు సుమారు 100 ఎకరాలకు పైగా ఉన్న నల్లచెరువు నేడే సగానికి పైగా కబ్జాకు గురయిందన్నారు. ఈ నల్లచెరువు ఉప్పల్, మేడిపల్లి మండలాల పరిధిలో ఉందన్నారు. రెండు మండలాల రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువు కబ్జాకు గురవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో చెరువు అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చెరువులో సరిహద్దులను నిర్ధారణ చేయకుండానే చెరువు మధ్యలో నుంచి కట్ట నిర్మాణం చేశారన్నారు. ఇదే అదునుగా గత ప్రభుత్వంలోనే కొందరి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దల అండతో కొందరు బీఆర్ఎస్ నాయకులు చెరువును కబ్జా చేసి నిర్మాణాలను చేపట్టారన్నారు. నల్లచెరువు పరిరక్షణకై త్వరలోనే ఉప్పల్‌కు రానున్నట్టుగా కమిషనర్ తెలిపారని పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు.

# విద్యార్థినీల ఆత్మ రక్షణకు కరాటే తప్పని సరి నేర్చుకోవాలి

### డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా

### డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా నేషనల్ కరాటే ఛాంపియన్ విజేతలకు అభినందనలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆత్మరక్షణ కోసం మహిళలు కరాటే విద్యను నేర్చుకోవడం ఈ రోజుల్లో తప్పని సరని డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా పేర్కొన్నారు.ఈ మేరకు జీవిఆర్ కరాటే అకాడమీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ నెల 4వ తేదీన బెంగళూరులో జరిగిన 11వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలలో బంగారు,రజత పథకాలతో పాటు చాంపియన్ సిప్ కప్ ను గెలిచి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప జేసిన జీవిఆర్ కరాటే విద్యార్థులను సౌమ్య మిశ్రా ప్రత్యేకంగా అభినందించారు.19 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా వారిలో 12 మంది బాలికలు,7 మంది బాలురు ఉన్నారు.ఇందులో బ్లాక్ బెల్ట్ అండర్ 19 సీనియర్ బాలికల విభాగంలో అమృతరెడ్డి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి భాగంలో బంగారు పతకం,అండర్ 18 బాలికల 60 కేజీల విభాగంలో యోగిని కటా బంగారు పతకం, కుమితి విభాగంలో బంగారు పతకం,50 కేజీల కటా విభాగంలో పైనీ బంగారు పతకం, కుమితి విభాగంలో బంగారు పతకం,అండర్ 16 బాలికల 60 కేజీల విభాగంలో గణ సంతోషినిరెడ్డి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,55 కేజీల విభాగంలో నిధివర్మ కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,12 సంవత్సరాల 60 కేజీల విభాగంలో అనగా కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, బ్రౌన్ బెల్ట్ 70o కేజీల విభాగంలో గౌతమి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,50 కేజీల విభాగంలో విశ్వజ్ఞ కటా విభాగంలో రజిత పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,-40 కేజీల విభాగంలో లోక్యశ్రీ కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,కలర్ బెల్ట్ అండర్ 14 బాలికల 45 కేజీల విభాగంలో యశస్వి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,40 కేజీల విభాగంలో దుహిత కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,30 కేజీల విభాగంలో మిధున సాయి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, బాలుర అండర్ 14 ఇయర్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో -50 కేజీల విభాగంలో అవిఘ్న వెంకటరెడ్డి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, కలర్ బెల్ట్ అండర్ 14 బాలుర 55 కేజీల విభాగంలో ఓమర్ కటా బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,అండర్ 45 కేజీల విభాగంలో సహర్ష్ కంచర్ల కటా బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, అండర్ 40 కేజీల విభాగంలో లక్ష్మీ నరసింహ కటా విభాగంలో రజిత పతకం, కుమితి విభాగంలో రజిత పతకం,-35 కేజీల విభాగంలో భార్గవసాయి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం, -30 కేజీల కటా విభాగంలో పృథ్వీరాజ్ బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,అండర్ 8 సంవత్సరాల విభాగంలో లక్షిత్ కుమితి విభాగంలో బంగారు పతకం,కటా విభాగంలో 17 బంగారు పథకాలు 2 రజిత పథకాలు, కుమితి విభాగంలో 18 బంగారు పతకాలు 1 రజిత పథకం, మొత్తం 34 బంగారు పతకాలు మూడు రజిత పథకాలు సాధించి చాంపియన్ షిప్ కప్ ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జివిఆర్ కరాటే అకాడమీలో డిజిపి. డైరెక్టర్ జనరల్ జైలు శాఖ డాక్టర్ సౌమ్య మిష ఐపీఎస్ గెలుపొందిన విద్యార్థులకు పథకాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ మాట్లాడుతూ నేటి రోజులలో బాలికలకు ఆత్మ రక్షణ విద్య ఎంతో అవసరమని ఈ మధ్య కాలంలో మహిళలు బాలికలపై జరుగుతున్న సంఘటనలు దేశంలో ఇక రాకూడదని అన్నారు.మహిళలు బాలికలు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం ఎంతో మంచిదని చెప్పారు. చిన్నారులు బాల్యం నుండే అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలన్నారు.చదువుతోపాటు ఆటపాటలు కూడా అవసరమన్నారు.విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రోత్సహించబడినప్పుడే వారి లోపల ఉన్న ప్రతిభ వెలికి తీసినవాళ్ళమౌతామన్నారు,దీనికి ప్రధాన పాత్ర వహించవలసింది తల్లిదండ్రులు మాత్రమే అని అన్నారు. జివిఆర్ కరాటే అకాడమీ ద్వారా ఎంతో మంది నైపుణ్యం కలిగిన విద్యార్థులను సమాజానికి అందించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్.గోపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, కరీం, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజ్ అవుట్ లెట్ సమస్య పరిష్కరించండి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన మేయర్ అజయ్

వాయిస్ టుడే న్యూస్, ఆగస్ట్ 12 బోడుప్పల్ : బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో మేయర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ సమస్య పరిష్కారం కొరకు దక్షిణ చర్యలు భాగంగా తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ని కలిసి హిమగిరి కాలనీ పక్కన ఉన్నటువంటి ఆర్టీసీ డిపో వారి రోడ్డు నుండి డ్రైనేజ్ అవుట్ లెట్ కలుపుకోవడానికి మున్సిపల్ కార్పొరేషన్ వారిని అను మతించాలని కోరిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

### ప్రజావాణి ని సధ్వినియోగం చేసుకోండి.

### బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్.

వాయిస్ టుడే న్యూస్, ఆగస్ట్ 12 బోడుప్పల్ : సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, అనంతరం ప్రజల దరఖాస్తులను అధికారుల సమక్షంలో స్వీకరించి వాటిపై తక్షణమే చర్యలు తీసుకోమని అధికారులకీ ఆదేశాలు జారిచేసారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ రామలింగం, స్థానిక కార్పొరేటర్లు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## అనారోగ్యం పాలైన బాలరాజుకు బాల్య మిత్రుల చేయూత

వాయిస్ టుడే న్యూస్, ఆగస్ట్ 12 మేడిపల్లి : ఇటీవల పెరాలసిస్ తో అనారోగ్యం పాలై మంచాన పడి నడవలేని దీనస్థితిలో ఉన్న గూడూరు కు చెందిన అంకర్ల బాలరాజుకు తోటి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు అంకర్ల బాలరాజు కు బాల్యమిత్రులు. కలర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రూప్ లోని మిత్రుల విరాళాలు ద్వారా సేకరించి రూ 20000/- రూపాయల నగదు, మరియు ఒకరు నెలకు సరిపోయే బియ్యము, కిరాణ వస్తువులను బాలరాజ్ ఇంటికి వెళ్లి కలర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మిత్రులు అందజేశారు. విరాళాలు అందజేసిన మిత్రులకు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుదినం తెలుగు దినపత్రిక ఎడిటర్ మంద స్వామి దాస్ గుజ్జ శ్రీనివాస్, సాదునేని శ్రీనివాస్, నిలం పురుషోత్తం వెంకటేష్, ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా నూతన అధ్యక్షులుగా బండి మహేష్

ఇబ్రహీంపట్నం: ఆగస్టు12 (వాయిస్ టుడే) మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా బండి మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మాల మహానాడు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన బండి మహేష్ కు, జిల్లా మాల మహానాడు అధ్యక్షునిగా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల మానాడు రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాలు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రతి మాల ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అందుకోసం గ్రామ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, బర్తాకి జగన్, అముదాల యాదగిరి, బర్తాకి పోచయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## మెడికల్ కాలేజి కోసం భూపరిశీలిన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో 64 వసర్వే నెంబర్ లో మెడికల్ కాలేజి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత్ జెండగే తో కలసి భూమిని పరిశీలించారు. మెడికల్ కాలేజి కి అవసరమయ్యే 20 ఎకరాల భూమిని పరిశీలించారు.వీరితో పాటు ఆర్డీవో,ఎమ్మార్వో,ఇతర అధికారులు,తదితరులు,స్థానికులు ఉన్నారు.



## రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి కైలాసపురం ఆలయంలో అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.లక్ష్మీ నారాయణ కళ్యాణం,నాగులపంచమి,బోనాల పండుగ ముగింపు వేడుకల సందర్భంగా విచ్చేసిన బీర్ల ఐలయ్య ని ఆలయ నిర్వాహకులు వంగపల్లి ఆంజనేయ స్వామి శాలువాతో సన్మానం చేశారు.



## ముఖ్యమంత్రి వికలాంగుల పెన్షన్ పెంపు ప్రకటన చేయాలి

**ప్రభుత్వ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**వికలాంగుల పెన్షన్ 4000 నుండి ఆరు వేలకు పెంచాలి**

**లేదంటే సీఎం ఇల్లు ముట్టడిస్తాం**

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య**

ఇబ్రహీంపట్నం: ఆగస్టు12 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ రోజు మెదక్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవనం లో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కాళ్ళ పాండు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విహెచ్పిస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య ముఖ్య అథితులుగా పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు నాలుగు వేల నుండి ఆరు వేలు వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు, బీడి కార్మికులకు రెండు వేల నుండి నాలుగు వేల పించన్ పెంచుతామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్న, ఇప్పటికి తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణలో మహిళలకు ఏవిధంగా ఆర్టీసిలో ఉచితంగా ప్రయాణం చేసే విధంగా చేశారో దివ్యాంగులకు కూడ ఉచితంగా ప్రయాణించే విధంగా క్రుషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్ (%ూఎణ%) వయసు మరియు నెట్ (%చీజు%) నుంచి వికలాంగుల అందరికీ మినహాయింపు ఇవ్వాలని, శారీరక వికలాంగుల రోస్టర్ 56ని 10లోపు మార్చాలని, ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే అన్ని ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇట్టి సమస్యల పరిష్కారం కోసం మందక్రిష్ణ మాదిగ చలో హైద్రాబాద్ కార్యక్రమము కోసం సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు. దానికోసం గ్రామ గ్రామాన విహెచ్పిఎస్ గ్రామ కమిటిలు, మండల కమిటిలు, జిల్లా కమిటిలు పునర్ నిర్మాణం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు చిట్టి రాజు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఊసన్న గల్ల తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన బాధితులకు సీఎం సహాయనిధి అభయం

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



కూకట్ పల్లి, ఆగష్టు 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని 121కూకట్ పల్లి డివిజన్, ప్రకాష్ నగర్ కు చెందిన మున్ని కృష్ణ నాయుడు బ్రెయిన్ స్ట్రోక్ వలన నగరంలోని సిటీ న్యూరో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తు చేయికోగా రూ. 60 వేలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు అట్టి చెక్కును కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతులమీదుగా మున్ని కృష్ణ నాయుడు భార్య లలిత, కుమార్తె జయలకు అందచేజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి బీఆర్ఎస్ కార్యకర్తలు

**పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువాలు కప్పిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



శేరిలింగంపల్లి, ఆగష్టు 12(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ అద్యక్షులు టీవీ మదన చారి మాదాపూర్ డివిజన్ ఓబీసీ ప్రెసిడెంట్ సత్యం శ్రీధర్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ సంతోష్ బాబు మరియు బీజేపీ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగావారికి ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ అందరి చూపు కాంగ్రెస్ వైపు అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన, అభివృద్ధిని చూసి ఆకర్షితులై, అనేక మంది బీజేపీ పార్టీ మరియు బీఆర్ఎస్ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయలని, వారధిగా పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలని, యువత అంతా కాంగ్రెస్ వైపే ఉందని, అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేయాలని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని, మాదాపూర్ డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, అనిల్ మరియు బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాదాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ ప్రెసిడెంట్ మధన చారి, ఓబీసీ ప్రెసిడెంట్ సత్యం మరియు శ్రీధర్, చిన్న, బుజ్జి, అనిల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ సంతోష్ బాబు, సురేష్ కుమార్, రాకేష్, బుజ్జి, రాజశేకర్, పరమేష్, రవి, జై సింగ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు

## పారిశుద్ధ్యంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




కూకట్ పల్లి, ఆగష్టు12(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం లోని స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కృష్ణారావు పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం కె.పి.హెచ్.బి.కాలనిలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద నీటి, డ్రైనేజీ వల్ల, వన్ సీటీ, లోద, మలేషియన్ టౌన్ షిప్ ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ప్రధానంగా కే.పి.హెచ్.బి కాలనీ లోని ఒకటవ రోడ్డు, మూడవ రోడ్డు, ఏడవ రోడ్డు లోని దోబీ ఘాట్ లను మోడల్ దోభి ఘాట్ లుగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. వర్షాలు వచ్చిన పుడు దోభీ ఘాట్ వద్ద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీలైనంత త్వరగా పనులు చేపడతామని సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ వారికి హామీ ఇచ్చారు.



## పెండింగ్లో నిలిచిన బోయిన్ చెరువు పనులను సత్వరమే ప్రారంభించాలి

**ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు**

ఓల్డ్ బోయిన్‌పల్లి, ఆగష్టు 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్పల్లి లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్ చెరువు పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి చేసిన బోయిన్ చెరువు పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో గుర్రపు డెక్క పేరుకు పోవడం వలన దోమలతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు ఫిర్యాదు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ అభివృద్ధి పనులకు కావలసిన నిధులను అధికారులతో చర్చించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే బతుకమ్మ, దసరా పండుగలను మరియు వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని చెరువు పనులను ముమ్మరం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, నరేంద్ర గౌడ్, మక్కల నర్సింగ్ రావు ఇజాజ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం

## స్థానిక కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్



కూకట్ పల్లి, ఆగష్టు 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని అవంతి నగర్ కాలనీ లో మూసాపేట్ డివిజన్ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మళ్ళీ బీజేపీ పార్టీ అధికారం చెప్పట్టడం గర్వకారణమని, పార్లమెంట్ ఎన్నికలలో మన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్నామని ఆ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి మరువలేనిదని, ఈ గెలుపు కార్యకర్తలంది అనారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎంత పటిష్టంగా ఉన్నదనే దానికి నిదర్శనం 8 పార్లమెంటు స్థానాలు మనం కైవసం చేసుకోవడమే అన్నారు. రానున్న స్థానికి సంస్థల ఎన్నికలలో అత్యధికంగా గెలుస్తున్నామన్నారు. కావున బూత్ స్థాయిలలో పార్టీని పటిష్టంగా చేయాలని కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో గద్దేనెక్కి ఇప్పుడు ఆ ఊసే ఎత్తకాపోవడం హాస్యస్పద్ధం అన్నారు. ఒక వైపు నిరుద్యోగ సమస్య వెంటాడుతున్నా జాబ్ క్యాలెండర్ పేరుతో పబ్బం గడపడం యువత గమనించలన్నారు. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ కార్డుల మంజూరు చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. మరో వైపు నిరుద్యోగ భృతి అంటూ ప్రచారం చేసి మళ్ళీ నిరుద్యోగులకు నిరాసే మిగిలించారన్నారు. వృధాప్య పెన్షన్ రూ.2వనుండి రూ .4వేలు ఇస్తామని చెప్పి వృద్ధుల ఆశలు ఆడి ఆశలు చేసిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు కేవలం రూ.10 వైల రైతులకు కూడా పూర్తిగా చేయలేక పోవడం ప్రభుత్వ దివాలు కోరు తనానికి నిదర్శనమని, తెలంగాణ రాష్ట్ర%శీ%లో సుమారు 80 వేయిల రైతులు రుణాలు పెండింగ్ లోనే ఉన్నాయాని గుర్తు చేశారు, పీజీ సదువుకునే విద్యార్థులకు ల్యాబ్ టాప్ లు ఇస్తామని అన్నారు. రూ.1 లక్ష ఇస్తామన్నారు. కాగా ఇప్పుడు ఆ ముచ్చటనే లేదని, ప్రజా పాలనని అన్ని దరఖాస్తులు జమ చేసుకుపోయినారే తప్ప ఇంతవరకు వాటిపై చర్చ లేద, ప్రజలకు లబ్ది లేదని, మహిళ మణులుకూ ప్రతి నెల ఇస్తామన్న మహాలక్ష్మి పథకం రూ.2500, ప్రతి నెల రూ.500 గ్యాస్ అన్నారని, ప్రభుత్వాన్ని నిలదిశారు. అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు పూర్తి స్థాయిలో అమలులేదని, అర్హులైన అనేక కుటుంబలకు లబ్ది చేకూరాలేదన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి కి ముష్టి రూ.10 వేల కోట్లు ఇస్తే ఎలా సరిపోతాయాని, టాక్స్ లో సింహ భాగం హైదరాబాద్ చెల్లిస్తుందని గుర్తు చేశారు. దీని మూలంగా అభివృద్ధి పనులు కుంట పడ్డాయాని నూతన సీసీ రోడ్లు నిర్మాణాలు ఆగిపోయినవి, నాలా పనులు ఆగిపోయినవి, శానిటేషన్ సమస్యలు తలెత్తాయన్నారు. దోమల బేడుద సమస్యకూ పలుమార్లు అధికారులకు తెలిపిన నిమ్మకి నిరీత్తినట్టు వ్యవహారిస్తుంనరన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చారని, దంట్లో ఏం నెరవేర్చకపోవడంతో 420 నే హామీలు ఇచ్చారని, ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాలు లేక దయనీయ పరిస్థితులలో ఉన్నాయని, విద్యకు పెద్దపీటమేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేవలం విద్యారంగానికి పదివేల కోట్ల కేటాయించడం శోచనీయమన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియిన్బర్స్మెంట్ సుమారు రూ.6వేల కోట్లు ఉండడంతో విద్యార్థులు తమకు రియంబర్స్మెంట్ వస్తుందో రాదో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారన్నారు. ఇదిలా ఉంటే మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సంవత్సర%శీ%లో నిలువ నీడ లేని నిరుపేదలకు ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం కింద రూ.1 కోటి నూతన గృహాలను నిర్మించేందుకు కంకణ భాద్దులై రాని, పీఎం విష్వకర్మ యోజన పథకం ద్వారా చేతి వృత్తులకూ స్కిల్ నేర్పించి రూ.3 లక్షల వరకు లోన్ సదుపాయం కల్పిస్తుందని, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ పథకంతో అనేక మందికి లబ్ది చేకూరె అవకాశం ఉందని కావున నిరుద్యోగులు ఉపయోగించుకోవలాన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పది రూ. 20 లక్షల వైద్య ఖర్చులు పేదలకు కేంద్ర అందిస్తుందని, ఈ పథకాలను పూర్తి గా ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎర్ర స్వామి, రమేష్ నాయర్, ఐలయ్య యాదవ్, భాస్కర్, బసవరాజ, శ్రీనివాస్, వెంకట్, శ్రీకాంత్, సతీష్ చారి, వెంకటేష్, డాకయ్య, డి శ్రీనివాస్, కిషోర్, బీజేవైఎం నాయకులు సాయి, కార్తీక్, అనిల్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు సద్గుణ రెడ్డి, విజయ భవాని, డివిజన్ ఉపాధ్యక్షులు శోభారాజన్, రాజేశ్వరి, హేమలత, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 12 ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదీదారులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించరాదని ఆమె సూచించారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యల కోసం వారికి అర్ధమయ్యే విధంగా సూచనలు అందించాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 265 విజ్ఞప్తులను అదనపు కలెక్టర్ డిఆర్డిఏ పిడి కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ కృష్ణ వేణి లతో కలిసి స్వీకరించారు. వచ్చిన విజ్ఞప్తుల్లో రెవెన్యూ శాఖకు 70, ఎస్సి కార్పొరేషన్ కు 159 , గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ 4, డిపిఓ, 3 నర్సంపేట మెడికల్ కళాశాల,3 మిగిలిన శాఖలకు ఒకటి చొప్పున దరఖాస్తు వచ్చాయి. ఈ ప్రజావాణిలో అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 12: స్వతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల ను జిల్లా కలెక్టర్ సత్య శారదా సోమవారం జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో కలెక్టర్ డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ప్రొటోకాల్ అనుసరించి సీటింగ్ ఏర్పాట్లను, స్టేజ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవ ముఖ్య అతిధితో జాతీయ పతాక ఆవిష్కరణ ఉన్నందున ఇందుకు సంబంధించి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకలకు విచ్చేసే ఆహూతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్స్, తాగు నీరు, టాయిలెట్స్ ఏర్పాటు సీజేయలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ. కృష్ణ వేణి, ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు, పోలీస్ అధికారులు, ఆర్ %డ%బి అధికారులు,వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# కొంగుబంగారంగా మారిన తాపాల లక్ష్మీ నరసింహ స్వామి

### వివాహా శుభకార్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన తాపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయము

### నేటి నుంచి దేవాలయ 20వ అధ్యయన బ్రహ్మోత్సవ వేడుకలు ప్రారంభం



కరీంనగర్ ఆగస్టు 12(వాయిస్ టుడే)తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని స్వయంభూ శ్రీ శ్రీ శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం భక్తులకు కొంగు బంగారంగా మారింది. భక్తులు కోరికలు తీర్చే స్వామిగా , వివాహ శుభకార్యాలకు కరీంనగర్ జిల్లాలోనే శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. ఈనెల 13 మంగళవారం నుండి దేవాలయ 20వ అధ్యాయన బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేద పండితులు, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ తిరునగిరి వేంకటాద్రి స్వామి నేతృత్వంలో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ కమిటీ తగిన ఏర్పాటు చేసింది. 13,14,15 తేదీల్లో విశేష పూజ కార్యక్రమాలు, 17 వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవము, సామూహిక అన్నదాన కార్యక్రమం, సామూహిక కుంకుమార్చనలు, హోమ కార్యక్రమాలు , 18,19 తేదీల్లో వివిధ పూజా కార్యక్రమాలను సహాయ అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి, పరంకుశం వెంకటరమణ, తిరుకోవళ్ళూర్ కిరణ్ కుమార్, అభిలాష్, లక్ష్మీ వర్ధన్, హర్షవర్ధన్, విష్ణువర్ధన్ల చే నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసినట్టు దేవాలయ కమిటీ అధ్యక్షులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. 20వ అధ్యాయన బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# బెంగాల్‌లో డాక్టర్ హత్యను నిరసిస్తూ టీటీడీజీఏ, టీజీడీజీఏ కొవ్వొత్తుల ర్యాలీ

### దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

### వైద్యులు, సిబ్బందికి రక్షణ కల్పించాలని వినతి



కరీంనగర్ ఆగస్టు 12(వాయిస్ టుడే)పశ్చిమ బెంగాల్ లోని ఆర్.జి.మెడికల్ కాలేజీలోని పల్మనరీ విభాగంలో రాత్రి విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ను సెమినార్ రూంలోనే రేప్ చేసి హత్య చేయడాన్ని తెలంగాణ టీచింగ్ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ (టీటీడీజీఏ), తెలంగాణ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్(టిజిడిజిఏ) తీవ్రంగా ఖండించింది. టీటీడీజీఏ అసోసియేషన్ కరీంనగర్ శాఖ అధ్యక్షులు డాక్టర్ హరి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఐఎంఏ అసోసియేషన్ నాయకులు, ప్రతిమ, చల్మెడ మెడికల్ కాలేజీలతోపాటు కరీంనగర్ కు చెందిన డాక్టర్లు ఈరోజు సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా నుండి కోర్టు చౌరస్తా వరకు నిర్వహించిన ఈ కొవ్వొత్తుల ర్యాలీలో దోషులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న డాక్టర్లకు రక్షణ లేకుండా పోయిందని ఈ సందర్భంగా డాక్టర్ హరిక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం కాపాడుతు డాక్టర్లకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. తెలంగాణ, పశ్చిమబెంగాల్ సహా దేశవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్లకు, నర్సులకు, ఇతర మెడికల్ సిబ్బందికి హాస్పిటల్స్ లో తగిన పోలీస్ సెక్యూరిటీ కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.



# యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు : ఎక్సైజ్ సీఐ మాధవి లత

జమ్మికుంట ఆగస్టు 12 ( వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలో సోమవారం రోజున ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని జమ్మికుంట ఎక్సైజ్ సీఐ ఎం మాధవి లత సూచించారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో జెడ్పిఎస్ హెచ్ పాఠశాలలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాలకు మానసికంగా శారీరకము గా ఆర్థికముగా సామాజికంగా ఎదురయ్యే ఇబ్బందుల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది, వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు, ఎక్సైజ్ ఎస్సై సౌమ్య, కానిస్టేబుల్ సాయి, కృష్ణారెడ్డి, విశ్వ, మహేష్, రేణుక,ఫయాజ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్,పెద్దపెల్లి జిల్లా ఆగస్టు12 (వాయిస్ టుడే) సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల పదకొండవ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్,జి హర్షవర్ధన్ కుం ఫు విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

# వరంగల్ టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్‌గా శామంతుల శ్రీనివాస్



వరంగల్ (వాయిస్ టుడే) ఆగష్టు 12 తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వరంగల్ జిల్లా కమిటీకి చైర్మన్ గా శామంతుల శ్రీనివాస్, కన్వీనర్ గా కొక్కొండ రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సోమవారం జిల్లా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దసిర్ అహ్మద్ ఖయ్యుమ్, నిమ్మని శేఖర్ రావు, బైరాపాక జయాకర్, కే. అంభరీష్ రావు చేతుల మీదుగా వారు స్వీకరించరు. అలాగే కమిటీ వైస్ చైర్మన్లు, జాయింట్ కన్వీనర్ల ను నియమించారు. వైస్ చైర్మన్లు గా ఈ.ఆనంద్ మోహన్, మొహమ్మద్ ఆజం,గునిగంటి శ్రీనివాస్, ఇజ్జగిరి సురేష్, కొడిదల సంజయ్ కుమార్, గంప వెంకట రమణ కాగా జాయింట్ కన్వీనర్లు గా జి.వి రమణ మూర్తి, గన్ను హరి హర కుమార్, ఎం. శ్రీనాథ్ బాబు, రొద్ద అమృత్ రావు, రాచర్ల సురేష్, మొహమ్మద్ జానిలను నియమిస్తూ టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా వరంగల్ జిల్లా కోర్ట్ లో సీనియర్ న్యాయవాదులు గా పనిచేస్తున్నారు. తమ పై ఎంతో నమ్మకం తో చైర్మన్ గా నియమించినందుకు శామంతుల శ్రీనివాస్,కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం పార్టీ ఆదేశాలను తుచా తప్పకుండ పాటిస్తామని, లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్కు, సీఎం రేవంత్రెడ్డికి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభాకర్, ఎంపీ లకు, ఎమ్మెల్యే లకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, న్యాయవాదులకు తన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూమి కబ్జాదారులపైన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి



జమ్మికుంట ఆగస్టు 12 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం లోని సర్వే నెం.467,654,629,657,887 గల భూమిని కబ్జాదారులపై చర్య తీసుకోవాలని కలెక్టర్ కి పిర్యాదు చేసిన జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి. పట్టణంలోని 10 కోట్ల విలువైన భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు, ఈ కబ్జా వెనుక బిఆర్ఎస్ పార్టీ నేతలు ఉండి ఈ తతంగం నడిపిస్తున్నారు, గతంలో సర్వే నెంబరు 467 ప్రభుత్వ భూమి ధర్మారం రెవెన్యూ పరిధి అలాగే 654, పట్టా భూమిని పట్టణ ప్రజలకు అందరికీ తెలుసు ప్రభుత్వం భూమిలో వడ్డెర కులానికి కొంచెం భూమి కేటాయించగా గత ఉప ఎన్నికల్లో 10 లక్షల రూపాయలు ప్రొసీడింగ్ ఇచ్చారు, కానీ నిధులు ఏమైనదో బిఆర్ఎస్ పార్టీ వాళ్లు చెప్పాలి తక్షణమే రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు కలిసి సర్వే చేసి ప్రభుత్వ భూమిని ఎంత, ప్రైవేటు భూమి ఎంత, హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. టౌన్ ప్లానింగ్ అధికారులు మండల రెవెన్యూ అధికారులు కొందరు లంచాలకు అలవాటు పడి కబ్జాలను చూసి చూడనట్టు వదిలేశారు. లక్షలాది రూపాయలు చేతులు మారాయి మండలంలోని అధికారులపై విచారణ జరిపి ప్రభుత్వ భూములను అలాగే చెరువుకుంట, భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కరీంనగర్ కి ఫిర్యాదు చేసినట్లు సమ్మిరెడ్డి తెలిపారు.




# తహశీల్దార్ రమేష్ బాబును ఘనంగా సన్మానించిన బి ఆర్ ఎస్ నాయకులు రాజ్ కుమార్

జమ్మికుంట ఆగస్టు 12 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం వెంకటేశ్వర్ల పల్లె గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఎస్సీ సెల్ బిఆర్ఎస్ నాయకులు బండారి రాజ్ కుమార్ సోమవారం జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన బండారి సమ్మక్క చంద్రయ్య కుమార్తె జ్యోతి కి వివాహం జరుగగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కును రమేష్ బాబు చేతుల మీదుగా బండారి సమ్మక్క కు అందజేశారు. లబ్ధి దారులు తహసీల్దార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారులకు తహశీల్దార్ రమేష్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు), కే.శ్రీకాంత్, సి హెచ్ మధునయ్య, జి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ జామియా మస్జీద్ అధ్యక్షుడిగా 5వ సారి ఎన్నికైన ముజాహిద్ హుస్సేన్



హుజురాబాద్ ఆగస్టు 12 (వాయిస్ టుడే): స్థానిక జామియా మస్జీద్ అధ్యక్షులు గా ఎండీ ముజాహిద్ హుస్సేన్ వరుసగా 5వ సారి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మస్జిద్ అండ్ ఈద్గా కమిటీ పనిచేసిన అతను ముస్లింల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసినట్లు చెప్పుకొచ్చారు. హుజురాబాద్ లోని ఉస్మాన్ సెట్ కాంప్లెక్స్, మరియు ఖబ్రిస్తాన్ కోసం ఎకరం నర స్థలము మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ ముస్లిం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని. ముస్లిం ల సంక్షేమనికి కృషి చేస్తానని. తనని గెలిపించిన హుజురాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# డిల్లీ ఎర్రకోట లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని తొర్తి శ్రీనివాస్‌కు ఆహ్వానం



కరీంనగర్ ఆగస్టు 12(వాయిస్ టుడే)ఢిల్లీ లోని ఎర్రకోట లో ఆగస్టు 15 న జరిగే 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల చారిత్రాత్మక కార్యక్రమానికి హాజరు కావాల్సింది యువశక్తి యూత్ సభ్యులు తొర్తి శ్రీనివాస్ కు ఆహ్వానం అందింది.సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషి కి గానూ నెహ్రూ యువ కేంద్ర,కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడాశాఖ, భారత ప్రభుత్వం శ్రీనివాస్ ను ఎంపిక చేసింది.దేశం నలుమూలల నుంచి 68 మంది యువకులను భారత్ వాలంటీర్ లు ఎంపిక చేసింది.ఇందులో తెలంగాణ రాష్ట్రం నుండి రాష్ట్ర యువ ప్రతినిధిగా శ్రీనివాస్ కు ప్రాతినిధ్యం లభించింది. గతంలో ను ఢిల్లీ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మేరీ మాటి,మేరీ దేశ్ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి శ్రీనివాస్ కు అవకాశం లభించింది. .ఉమ్మడి జిల్లా ఉత్తమ యువజన సంఘం అవార్డి,విద్యార్థి,సామాజిక ఉద్యమాల్లో,జాతీయత భావాలను పెంపొందించేందుకు,దేశ సేవనే పరమావధి గా ముందుకు సాగు తానని శ్రీనివాస్ తెలిపారు . స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన అధికారులకు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

తొర్రూరు , ఆగస్ట్ 12 వాయిస్ టుడే: 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ఈనెల 12నుండి15 వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా సోమవారం తొర్రూరు పట్టణంలో బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో 500మందితో తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు జాతీయ జెండాలు చేతబూని భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ధేశ ప్రజల హృదయాలలో దేశభక్తిని మరోసారి తట్టిలేపుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ ద్వారా ప్రతీ పౌరుడు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారని,దీనిలో భాగంగానే దేశవ్యాప్తంగా యువ మోర్చా కార్యకర్తలు లక్షలాదిగా తరలి వచ్చి పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం అనేక మంది ధేశ భక్తులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని వారి త్యాగాలను స్మరించుకుంటూ, రాబోయే తరాలకు నాటి స్వాతంత్ర్య సమర యోధుల పోరాటం,వీర యోధుల చరిత్ర ను తెలియజేసి వారిలో ఈధేశం, సంస్కృతి పట్ల,ధర్మం పట్ల గౌరవం పెంపొందించే విధంగా ఈ తిరంగా ర్యాలీలు




చేపట్టామని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తమ ధేశ భక్తిని చాటుకోవాలని తెలిపారు.ఈర్యాలీలో బీజేవైఎం కాలేజీ అవుట్ రీచ్ జిల్లా కన్వీనర్ నూకల నవీన్, మీడియా కో కన్వీనర్ చెన్నబోయిన రాజు,బీజేపీ,రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, మరియు వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్టు రాంబాబు,గట్ల భరత్, జలగం రవి,గంధం రాజు, నడిగడ్డ సందీప్, విష్ణు ,సిహెచ్.విజయ్ కుమార్, కుమ్మరికుంట్ల శివ,తాటి జగదీష్,సిద్ధు,భూక్యా నాగేష్,బబ్లూ, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రేన్ మార్కెట్ గౌట్ హై స్కూల్‌లో వరంగల్ షీ టిమ్ అవగాహనా సదస్సు

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 12: వరంగల్ గ్రేన్ మార్కెట్ గవర్నమెంట్ హైస్కూల్ లో సోమవారం నాడు వరంగల్ షి టీం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లల కు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని అయన అన్నారు.ఈ సదస్సు లో గ్రేన్ మార్కెట్ గవర్నమెంట్ హై స్కూల్ చెందిన దాదాపు 100 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అలాగే విద్యార్థులు ఈవ్ టీజింగ్ మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు అలాగే సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 నెంబర్ కి పిర్యాదు చేయాలనీ అన్నారు . గుర్తు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని, షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ నరసింహ రావు, స్కూల్ టీచర్స్ సృజన, మనోహర్, తిరిపతి, వీణ మరియు షీ టీమ్ నుండి ,జె.రాజేందర్,కానిస్టేబుల్ కే. వంశీకృష్ణ తదితరులు హాజరైనారు.



## మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం ఇరవై లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

### కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా

ముదిగొండ మండలం ఆగస్ట్ 12 వాయిస్ టుడే : విద్యాశాఖ నందు సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా సూచన మేరకు స్థానిక మండల వనరుల కేంద్రం నందు మధ్యాన భోజన విరామం లో పని భారం ,ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన వారికి నివాళు లు అర్పించారు.ఈ సంధర్భంగా ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా మాట్లాడుతూ మన జిల్లాలో ఇటీవల సిఆర్పి దాసు, ఆదిలాబాద్ జిల్లాలో ఐఈఆర్పీ మమత గుండె పోటుతో చనిపోయారని, ఇప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. పది హేను సంవత్సరాల నుండి వెట్టి చాకిరి చేస్తూ ఉద్యోగ భద్రత లేక అతి తక్కువ వేతనంతో పనిచేస్తూ, పని వత్తిడి కారణంగా చనిపోయిన వారికి కనీసం అంత్యక్రియలకు కూడా ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వక పోవడం దారుణం అన్నారు. వీరి కుటుంబాలకు ప్రభుత్వం వేంటనే ఇరవై లక్షలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి పాఠశాల సిబ్బంది సఫియా, నిర్మల, నాగమణి, సుకన్య, రాధా, ఉమాదేవి, స్వాతి, సుహాసిని, కృష్ణవేణి, ఉమా, కల్పన తదితరులు ఉన్నారు.

## జోగు శ్రీశైలం మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన జోగు శ్రీశైలం గుండెపోటుతో మృతి చెందగా అతని మృతదేహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఈరసరపు యాదగిరి గౌడ్ నివాళు లర్పించారు. సీతారాంపురం గ్రామానికి మాజీ సర్పంచిగా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా ప్రజలకు ఓవైపు పార్టీకి అనేక రకాలుగా జోగు శ్రీశైలం గారు సేవలు అందించారని అతడి జ్ఞాపకాలను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గుర్తు చేసుకున్నారుద.

## పాపయ్య ఆశయాలు సాధించాలి

కోదాడ /చిలుకూరు: ఆగస్టు 12(వాయిస్ టుడే ప్రతినిధి.) మున్నూరు కాపు సంఘ నాయకులు పింద్రతి పాపయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి, మున్నూరు కాపు సంఘానికి, కుటుంబానికి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పార సీతయ్య అన్నారు. సోమవారం చిలుకూరు మండలం, చె న్నారి గూడెం కి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి పింద్ర తి. హనుమంతరావు తండ్రి పాపయ్య సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరు కాపు సంఘం బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.





## మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే అన్ని డిపార్టుమెంట్ ల కార్మికులు అందరూ కలిసి సోమవారం రైల్వేస్టేషన్ ఆవరణలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచి సెక్రటరి, డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్కే ఖాజా బాబా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల ప్రధాన డిమాండ్ల ను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ముఖ్యంగా కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచడంలో విఫలమైందని అయిందని అన్నారు. కరోనా సమయంలో కార్మికులకు నిలిపివేసిన 18 నెలల డిఎ బకాయిలు చెల్లించడం లేదని, 2026 నుండి అమలు కావల్సిన 8వ పే కమిషన్ ను ఏర్పాటు చేయకపోవడం వంటి కార్మిక వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడుతుంది అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే భవిష్యత్తులో ఎస్సీఆర్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. రైల్వే కార్మికులకు అన్నివేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోలా వెంకటేశ్వర్లు, బస్వారి పుల్లయ్య, ఓం కుమార్, పవన్, ఉదయ్, సంపత్, రవితేజ, రవి, మనోజ్ వెంకట్, వై గోపాల్ రావు, భార్గవి, మీన తదితరులు పాల్గొన్నారు.




## భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలి: ఎస్పీ రోహిత్ రాజు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 12) గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.ఈ రోజు ఇట్టి కార్యక్రమంలో మొత్తం 07 గురు భాదితులు ఎస్పీ ని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు.ఇందులో నలుగురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ కి తెలియజేసారు.ఒక భాధితురాలు తనను,తన పిల్లలను గత మూడు సంవత్సరాలుగా తన భర్త పట్టించుకోవడం లేదని,తమకు న్యాయం చేయాలని కోరారు.మరో ఇద్దరు భాధితులు ఇటీవల తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు.ఈ ఏడుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## త్వరగతిన కొత్త పంటరుణాలు ఇవ్వాలి: ఛైర్మన్

### ఆధార్ ఎర్రర్ లను ప్రభుత్వ అనుమతితో సరిచేయాలి
### ఋణమాఫీ పొందిన రైతులకు తిరిగి రెన్యువల్ చేయాలి



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: రుణ మాఫీ 2024 కింద జిల్లాలో లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంటరుణాలు ఇవ్వవలసిందిగా తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు సూచించారు. సోమవారం వరంగల్ జిల్లా సహకార కేంద్రం ప్రధాన కార్యాలయంలో అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో ఛైర్మన్ రవీందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆధార్‌లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం అనుమతితో ఈ నెల 19వ తేది లోగా సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. అర్హులైన రైతుల యొక్క రుణాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వాన్ని ప్రదర్శించిన సంఘాల సిబ్బందిని భాద్యులను చేయవలసిందిగా సంబధిత డిసిఓ లకు సమాచారం ఇవ్వాలని బ్యాంక్ సీఈఓ ని ఛైర్మన్ ఆదేశించారు. ప్రతి సంఘాలను సందర్శించి ఋణమాఫీ పొందిన రైతులకు వీలైనంత త్వరగా తిరిగి రెన్యువల్ చేయాల్సిందిగా సూచించారు. తద్వారా రైతులకు వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి ఇబ్బందులు తలెత్తకుండా సాగు చేస్తారని సూచించారు. లోన్ రికవరీ మరియు పాలసీ మార్గదర్శకాలపై విద్య రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, బంగారం రుణాలు, డిపాజిట్స్ పై ఛైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, డీజీఎం అశోక్, ఏజిఎంలు మధు, గొట్టం స్రవంతి, కృష్ణ మోహన్, గంప స్రవంతి, రాజు, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## వాలీబాల్ గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



షాద్ నగర్ /వాయిస్ టుడే /ఆగస్టు 12: నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గ్రౌండ్ నిర్మాణ దాత, స్పాన్సర్ బంటారం మల్లేష్ గౌడ్, ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన బంటారం మల్లేష్ గౌడ్, వాలీబాల్ సిబ్బంది మంటారం మల్లేష్ కి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డ్ నెంబర్ ఎం భాస్కర్ గౌడ్, రవితేజ, యువకులు మరికల్ ప్రశాంత్ గౌడ్, బండి రమేష్, ఎలికట్టే సుమన్, ఆర్ ప్రభాకర్, వి శ్రీనివాస్ చారి, బంటారం ప్రదీప్ గౌడ్, కొత్తూరు రాజు, ఎలక్ట్రీషన్ బల్జ శివ, కార్తీక్ గౌడ్, నర్సింగ్ రావు, వాలీబా ఆర్గనైజర్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బంటారం మల్లేష్ గౌడ్ తెలిపారు.

# కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరగా పూర్తిచేయాలి: కలెక్టర్



### వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: కాళోజీ కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యుఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న కాళోజి కళాక్షేత్రంలోని ఆడిటోరియం, పెయింటింగ్స్, టైల్స్, ఎలక్ట్రికల్, ప్లంబర్, ఫ్యాబ్రికేషన్ తదితర పనులను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన పనులపురోగతి వివరాలను అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల వేగం పెంచాలని, పనిచేసే కార్మికుల సంఖ్యను పెంచి పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ భీమ్రావు, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం : సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, పర్యాటక శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి జిల్లాలో పర్యాటకశాఖ అభివృద్ధి చేయడంలో భాగంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా మంత్రులు స్థానిక శాసనసభ్యులు అయినా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి కిన్నెరసాని ప్రాజెక్టులో బోటులో విహరించి కిన్నెరసాని అభయారణ్య ప్రాంతాన్ని, దీవులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కిన్నెరసాని ప్రాజెక్ట్ వివరాలు నీటి నిలువల గురించి ఉపముఖ్యమంత్రి పర్యట శాఖ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా అందరికీ భోజనాలు వడ్డించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. కిన్నరసాని అనేది చాలా చరిత్రత్మకమైనది. దీనిగురించి చాలా కావ్యాల్లో, అనేక గ్రంథాల్లో కిన్నెరసాని ప్రస్తావన ఉంది.. చుట్టూ పచ్చని చెట్లు.. మధ్యలో విశాలమైన నీటి వనరు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కిన్నెరసాని ప్రాజెక్టు అన్ని రకాలుగా అవకాశం ఉంది అన్నారు. పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ కు పర్యాటక రంగం అభివృద్ధి కొరకు తగిన చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ నేపథ్యంలోనే సంబంధిత ఇరిగేషన్, ఫారెస్ట్, విద్యుత్తు, పర్యాటక ఇతర సమన్వయంతో అభివృద్ధి చేస్తాం. వరల్డ్ బెస్ట్ ఒక కన్సల్టెన్సీ ని ఎంపిక చేసి కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి పనులు అప్పగించే ఆలోచనలో ఉన్నాం.

అధికారులు ఖమ్మం జిల్లా ప్రాజెక్ట్ రిపోర్ట్ పంపితే కేంద్ర నిధులతో చేసుకొని ముందుకు వెళ్తాం అన్నారు. పర్యాటక పటంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దుతాం అన్నారు. అనంతరం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. జిల్లాను పర్యాటకం అనే పదానికి ఒక పర్యాయపదంగా తీర్చిదిద్దుతాం. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పర్యాటక ప్రాంతాలను కోరుతున్నాను నెలలో ఒకసారి అయినా కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి పర్యాటక ప్రాంతాల్లో విడిది చేయాలి దీని ద్వారా పర్యాటక ప్రాంతాలు ప్రాచుర్యంలోకి వస్తాయిఅన్నారు. దీని ద్వారా పర్యాటకుల సంఖ్యతో పాటు ఆదాయం పెరుగుతోంది. టూరిజం ప్రమోషన్ లో భాగంగా ఇవాళ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించాం కిన్నెరసాని రిజర్వాయర్ లో బోటులో విహరించారు. కెన్నెరసానిని వెడ్డింగ్ డెస్టినేషన్ సెంటర్ గా తీర్చిదిద్దడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. హైల్యాండ్స్ లో కాటేజీల నిర్మాణానికి సంబంధించి పర్యావరణ అనుమతులు, సాధ్యాసాధ్యాలపై చర్చించారు. జిల్లాను పర్యాటకం అనే పదానికి పర్యాయపదంగా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు. అనంతరం10.77 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కిన్నెరసాని లో జరుగుతున్న కాటేజీ నిర్మాణ పనులపురోగతిని పరిశీలించారు. అనంతరం కొత్తగూడెంలో రూ. 12.36 కోట్లతో నిర్మిస్తున్న హరిత హెూటల్, కన్వెన్షన్ సెంటర్ పనుల పురోగతిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని హంగులతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల్లో పనులు పూర్తి అవుతాయని అధికారులు వివరించారు. స్థానిక శాసనసభ్యులు కోననేని సాంబశివరావు మాట్లాడుతూ కిన్నెరసాని అభయారణ్యంలో ఉన్న జింకల పార్కును విస్తరణ చేపట్టడం ద్వారా రాష్ట్రంలోనే అతిపెద్ద జింకల పార్కుగా ఏర్పాటు చేయవచ్చు అని, అదేవిధంగా కిన్నెరసాని తీగల వంతెన మరియు ట్రెక్కింగ్ ను ఏర్పాటు చేయాలని పర్యటక శాఖ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం జిఎం హెూటల్స్ నాథన్ కట్టి, టూరిజం డి ఈ రామకృష్ణ, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, అటవీశాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీ టీం కృషి చేస్తుంది

### విద్యార్థినీ విద్యార్థులు మహిళల రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాలి

### హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్




వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 13 హుస్నాబాద్ నియోజకవర్గం: సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాలు బుట్టా బ్యాడ్ టచ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు మరియు ఏ సమయంలోనైనా మహిళలకు ఏదైనా ఆ పద వస్తే షీ టీంపనిచేస్తుందని ఎల్లప్పుడూ పోలీసులు ప్రజల సేవలో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు మరియు కోయిడ్ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ మహిళల భద్రతకు షీ టీం కృషి చేస్తుందని అన్నారు జిల్లాలోని మహిళలు యువతులు ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలన్నారు మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీం పనిచేస్తున్నాయని తెలిపారు షీ టీం సభ్యులు ఏ సమయంలోనైనా ఏ సమస్య వచ్చినా ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని విద్యార్థులకు సూచించారు జూలై 1 నుండి అమలు అవుతున్న నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు 100కు కాల్ చేయగానే పోలీసు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో 100 డయల్ ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుస్నాబాద్ షీ టీంబృందం సదయ్య హెడ్ కానిస్టేబుల్ స్వప్న ప్రశాంతి కృష్ణ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



# అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భవన దినోత్సవం

వాయిస్ టుడే ఆగస్టు 12 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా చేర్యాల అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో 89వ ఆవిర్భావన దినోత్సవం సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల నరేష్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వేచ్ఛ స్వతంత్రాల కోసం 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లక్నోలోని బెనారస్ యూనివర్సిటీలో ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ దేశ స్వతంత్రం కోసం ఎంతోమంది విద్యార్థులు ప్రాణ త్యాగం చేసిన ఘనమైన చరిత్ర కలిగిందని ఆయన అన్నారు తెలంగాణ ఉద్యమంలో మలిదశ పోరాటంలో ఏఐఎస్ఎఫ్ నిరంతరం ఉద్యమాల నడిపిందని దేశ స్వతంత్రంలో అనేక మంది విద్యార్థుల ప్రాణ త్యాగం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన సంఘం తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులను సంఘటిత పరిచి తెలంగాణ వచ్చేంతవరకు పోరాడిన చరిత్ర కలిగిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు నాటి నుండి నేటి వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం విద్యార్థులను చైతన్య పరుస్తూ యూనివర్సిటీలో డిగ్రీ కళాశాలలో పాఠశాలలు ప్రతి ప్రాంతంలో సమస్యలను వెలికి తీసి అధికారులకు సమస్యలను తెలియజేస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని తెలియజేశారు ఈ సంఘం ఏర్పడి నేటితో 89 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ 12 తేదీ నుండి 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘం ఉత్సవాలను నిర్వహిస్తున్నామని విద్యార్థులు మేధావులు ఈ ఉత్సవాలలో పాల్గొని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చేర్యాల ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ మహమ్మద్ యాసిన్ మండల నాయకులు హనుమాన్ పోతుగంటి హర్షవర్ధన్ కల్లాటి చందు వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలి: కలెక్టర్ ప్రావీణ్య



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా వ్యాప్తంగా మొత్తం 349 దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ శాఖ 18, భూ సర్వే 05, డి.ఈ.ఓ 02, మెడికల్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ 02, జిల్లా పంచాయతీరాజ్ 03, ఎస్సీ డెవలప్మెంట్ (దళిత బంధు)182, ఆర్.డి.ఓ ఆఫీసులకు పరకాల 13, హనుమకొండ 11, తహశీల్దార్ కర్యాలయానికి ధర్మసాగర్ 03, కాజీపేట 07, హాసన్ పర్తి 11 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి, డి.ఆర్.ఓ వై.వి గణేష్ , డి.ఆర్.డి.ఓ పి.డి నగా పద్మజ తో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా మున్సిపల్, భూ సర్వే అండ్ ల్యాండ్ రీకార్డ్స్, రెవెన్యూ పరిధిలోని వచ్చిన అన్ని సమస్యల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి, డి.ర్.ఓ వై.వీ గణేష్, హనుమకొండ ఆర్.డి.ఓ వెంకటేష్, డి.ఆర్.డి.ఏ పి.డి నగా పద్మజ, సివిల్ సప్లైస్ అధికారి వసంత లక్ష్మి, ఎడ్యుకేషన్ సూపరిండెంట్ శ్రీనివాస్ మరియు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు 12 వేల ఆర్థిక సహాయం అందించాలి

### వ్య.కా.సం. నేత ధనుంజయ నాయుడు డిమాండ్



సూర్యాపేట ,ఆగస్టు 12(వాయిస్ టుడే ప్రతినిధి) వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ గత నవంబర్ లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరంవారు మాట్లాడుతూ... భూమిలేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తావని నేటి ముఖ్యమంత్రి నాటి ఎన్నికల సభలో హామీ ఇచ్చి ఉన్నారని, ఇండ్లు లేని వ్యవసాయ కార్మికులను గుర్తించి ఇళ్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణ కొరకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుకు నోచుకోడి నిరుపేదలను గుర్తించి కార్డులు ఇస్తామని, మునిసిపల్ కేంద్రాల్లోనూ మరియు కార్పొరేషన్లలోను ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తామని అనేక హామీలు ఇచ్చి ఉన్నందున వాటి అమలుకై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలాగే పెండింగులో ఉన్న ఉపాధి హామీ కూలీల బిల్లులు వెంటనే విడుదల చేయాలని వారుడిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలను చేస్తున్నదని, ప్రతి బడ్జెట్లో నిధులు కోత విధిస్తూ, పథకాలు ఎత్తి వేసేందుకు అనేక కొర్రీలుపెడుతూ.... రాక్షస ఆనందం పొందుతున్నదని, సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయలు వేతనంఇవ్వాలని అందుకు తగు బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు బూర వెంకటేశ్వర్లు, మీసాల శీను రడపగ మహేష్ ఎడ్ల సైదులు, సత్యవతి వెంకటమ్మ ఆర్ సత్యం పాల్గొన్నారు.

# హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ బరిలో కాంతాల శివరాధ కృష్ణ అలియాస్ శివారెడ్డి


### సమాజసేవే తన లక్ష్యమని యువజన సమస్యలే తన లక్ష్యం ఉంటున్న శివారెడ్డి



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన కాంతాల శివ రాధాకృష్ణ అలియా శివారెడ్డి గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా యువజన సమస్యలే తన ఎజెండాగా పోరాటం కొనసాగిస్తున్నాడు అంతేకాకుండా సమాజంలో తన వంతు పాత్రగా విద్యార్థుల హక్కుల కోసం మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల మరియు యువతకు ఉద్యోగాలు లక్ష్యంగా అనేక పోరాటాలను సాగిస్తున్నాడు అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలో తన వంతు పాత్రను నిర్వహిస్తూ యూత్ కాంగ్రెస్ లో తన వంతు గురుతర బాధ్యతను నిర్వహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు అంతేకాకుండా విద్యార్థులకు కళాశాలలో ఏ సమస్య వచ్చినా నేనున్నా అంటూ ముందుండి అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం సభ్యత్వాల కార్యక్రమం మరియు పార్టీ యూత్ కాంగ్రెస్ సంబంధించిన అనేక కార్యక్రమాలు తన బాధ్యతగా నిర్వహిస్తున్నాడు అయితే తన వంతు బాధ్యతగా రాబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నాడు కావున యువత వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కాంతాల శివరాధకృష్ణను యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించాలని హుస్నాబాద్ నియోజకవర్గం లోని యువకులను అభ్యర్థిస్తున్నాడు తనను గెలిపించినట్టయితే హుస్నాబాద్ అసెంబ్లీ పరిధిలో మరియు రాష్ట్రస్థాయిలో యువతకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలిపారు మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా నా నడవడిక ఉంటుందని ఈ సందర్భంగా శివరామకృష్ణ పేర్కొన్నారు తర్వాత అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కార్యకర్తలను అభ్యర్థించడం జరిగింది గత కొన్ని రోజుల్లో జరిగే హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.

# చదువుకున్న సర్టిఫికెట్స్ ఆర్టీసీ బస్సులో మిస్ అయిపోయాయి

వాయిస్ టుడే ఆగస్టు 12( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా తేదీ-12-08-2024 నా పేరు రుక్షాన కౌసర్ మా తండ్రి జమాలుద్దీన్ నా ఇంటర్ సర్టిపికెట్స్ మీస్సై నాయి దయ చేసి ఎవరికన్నా తెలిసిన యెడల మా ఈ ఫోన్ నంబర్9133662651 కి కాల్ చేసి సహాయం అందించ గలరని ఆశిస్తున్నాను.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో గజ్వేల్ నుంచి సిద్దిపేట వేలే సమయం లో గత కొద్ది రోజుల క్రితం ఆర్టిసి బస్సులో ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ ఎండి రుక్సానా కౌసర్ ది పోయింది డటార్ ఆఫ్ జమాలుద్దీన్ గజ్వేల్ నుంచి సిద్దిపేట పోయే క్రమంలో ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ పోయింది ఎవరికైనా దొరికితే ఇవ్వగలరు.



GOVERNMENT OF TELANGANA
MeeSeva Portal
AA 29147351

POLICE - MISSING / LOST DOCUMENTS / ARTICLES RECEIPT

| | | | |
|---|---|---|---|
| Acknowledgement Number: | 15200908241812301737 | Applicant Name : | RUKSANA KOUSER |
| Service Name : | Missing / Lost Documents / Articles | Department Name: | Police |
| Sub Service Name: | Certificates | | |
| Estimated Completion Time: | 7 Working Days | Date Of submission: | Fri Aug 09 18:25:26 IST 2024 |
| Payment Reference Number: | METS7827744 | Payment Amount: | 145.0 |

All Rights Reserved with Commissioner, Electronic Services Delivery, ITE & C Department, Government of Telangana

Help Line Number : 9121107204, 9121107206

Father/Mother/Spouse Details

MD Jamaluddin

Address and Contact Deatials

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 13 ఆగస్టు 2024



## ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలి: జిల్లా ఎస్పీ జానకి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 12: పాలమూరు: జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి లో భాగంగా జిల్లా ఎస్పీ డి.జానకి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలియజేశారు. సోమవారం మొత్తం 10 దరఖాస్తులు వచ్చాయి, అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వచ్చిన , గంజాయి విక్రయం జరుగుతున్నా లేదా రవాన చేస్తున్న, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు, 100 కి లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూం నెంబర్ 8712659360 కి ఫోన్ ద్వారా సమాచారం చేయగలరని. సమాచారం తెలిపిన వారి వివరాలు గుప్తంగా ఉంచుతున్నారు తెలియజేశారు.



## చలో హైదరాబాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు

### 30 ఏళ్ల పోరాటం సాధించిన కలను పండగ చేసుకుందాం తరలి రండి

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 13 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం లో మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ నాయకులు చలో హైదరాబాద్ స్వాగతం సుస్వాగతం దళిత పితామహుడు మందకృష్ణ మాదిగ హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకాలని హుస్నాబాద్ నియోజకవర్గ తరఫున భారీగా మాదిగ ఉప కులాలు కుల సంఘ నాయకులు తరలి వెళ్లాలని బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈరోజు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం సాధించిన మాదిగల ఆణిముత్యం లారా రండి తరలి రండి అని పిలుపునిచ్చారు హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభకు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా బత్తుల చంద్రమౌళి ఇన్చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు 19వ వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీష్ మాజీ కౌన్సిలర్ గాదపాక రవీందర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎలగందుల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి తామస్ గడిపే కొమురయ్య బత్తుల రవి శంకర్ బాబు ఎమ్మార్పీఎస్ నాయకులు ముక్కెర సంపత్ కుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అశోక్ సంచల గణేష్ గడిపి సత్యం గడిపే బాలు కొమ్ముల సంపత్ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంతో పాఠశాలలను పట్టించుకోని గత ప్రభుత్వం: ఎమ్మెల్యే కేఆర్

### కస్తూరి గాంధీ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పాఠశాలలను పట్టించుకోకుండా పూర్తిగా అధ్వానంగా అయ్యాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తెలిపారు. సోమవారం వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలోని కస్తూరి గాంధీ బాలికల పాఠశాలను, జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాఠశాలను పట్టించుకోకుండా పూర్తిగా అధ్వానంగా మారి దుర్వాసన వస్తుండడంతో పిల్లలు ఆరోగ్యానికి గురవుతున్నారని పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే కి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు పాఠశాల ఆవరణం లోకి వెళ్లి వంటశాలను, విద్యార్థులకు పెట్టే భోజనం నాణ్యతగా ఉందా లేదా అని పరిశీలించారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించగా మౌలిక సదుపాయాలు సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మత్తులు చేపిస్తానని విద్యార్థులకు హామీనిచ్చారు. వాటర్ ప్లాంట్, తరగతి గదిలో తలుపులు కిటికీలు సరిగా లేనందున కొంతమంది నాయకులు చిన్న చిన్న మరమ్మత్తులు మేము చేపిస్తామని ముందుకు వచ్చారు. అనంతరం జూనియర్ కాలేజీ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రహరీ గోడ మరియు చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినీలు ఎమ్మెల్యే కు తెలియజేయడంతో ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సానుకూలంగా స్పందించి త్వరితగతన పనులు పూర్తి చేపిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కమ్మగొని ప్రభాకర్ గౌడ్, శ్రీపాద సతీష్, యాదగిరి, మరుపట్ల సాయికుమార్, అక్బర్, కొండేటి బాలకృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల బ్లాక్ గ్రామ స్థాయి నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలతో ప్రజల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్

### రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్

### ప్రాజెక్టుల పేరుతో ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని విమర్శ



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 12: ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధపడిందని ప్రాంతాల మధ్యన చిచ్చుపెట్టే దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోసినేని సుదర్శన్ రావు టీ సాగర్ లు విమర్శించారు. సోమవారం సుజాతనగర్ లో సంఘం అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సులో వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తికాకుండానే హడావుడిగా ప్రారంభోత్సవానికి ప్రభుత్వం సిద్ధపడిందని వారు విమర్శించారు 18 వేల కోట్ల రూపాయలు తో నిర్మాణం చేపడుతున్న ఈ ప్రాజెక్టు ఇప్పటికీ ఎనిమిది వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసింది ఇంకా పదివేల కోట్లు పైన పనిచేయవలసి ఉంది అటువంటి స్థితిలో ప్రారంభించాల్సిన అవసరం ఏమి ఏర్పడిందని వారు ప్రశ్నించారు నేడు సీతారామ ఎత్తిపోత పథకాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్టు మంత్రులు ప్రకటన చేస్తున్నారు ఈ ప్రారంభించిన తర్వాత నీటిని ఏ విధంగా విడుదల చేస్తారు ప్రకటించట్లేదని వారన్నారు గోదావరిపై సీతమ్మ సాగర్ డ్యాం పూర్తి కాకుండా నీరు సీతారామ ప్రాజెక్టులకు ఎలా వస్తుందని వారు ప్రశ్నించారు సీతారామ ప్రాజెక్టు కట్టేదే గోదావరి బ్యాక్ వాటర్ తో అటువంటి బ్యాక్ వాటర్ లేకుండా ఈ ప్రాజెక్టు ఎలా నడుస్తుందని వారు అన్నారు ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని ప్రాధాన్యత క్రమంలో విడుదల చేయాల్సి ఉండగా దానిని ప్రభుత్వం నేడు ఉల్లంఘిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మంత్రులు తమ పలుకుబడి కలిగిన ప్రాంతాలకు నీటిని విడుదల చేయడానికి హడావుడి చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారంగా సీతారామ ప్రాజెక్టుని పునరుద్ధరించట్లేదని వారు పేర్కొన్నారు ముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి మూడున్నర లక్షల ఎకరాలకి నీరు అందించిన తర్వాత ఖమ్మం మహబూబాబాద్ జిల్లాలకు అందించాల్సిందని అటువంటి ప్రాధాన్యతను తప్పి ఇష్టానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు దుయ్య బెట్టారు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సాగునీటి ప్రాజెక్టులు కడుతున్న మంత్రుల అత్యుత్సాహంతో నాణ్యత ప్రమాణాలు కోల్పోయి నిర్జీవంగా మిగిలిపోతున్నాయని నీటిని సరఫరా చేయకుండా బూడిదలో పోసిన పన్నీరు చందంగా" మారుతున్నాయని వారన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు సహనంతో సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని అటువంటి వారి ఆశలను అడియాసలు చేయటానికి ప్రభుత్వం పూనుకుంటుందని వారు పేర్కొన్నారు గోదావరిపై నిర్మిస్తున్న సీతమ్మ సాగరు బౌలార్ధక సాగర్ ప్రాజెక్టు అని 280 మెగావాట్ల విద్యుత్తు,30టిఎంసి ల వాటర్ స్టోరేజీ, రహదారి, మిషన్ భగీరథ, హెవీ వాటర్ ప్లాంట్ వాటర్, వంటి బహుళ ప్రయోజనాలతో 3500 కోట్లతో నిర్మిస్తున్న ప్రాజెక్టు అని అటువంటి ప్రాజెక్టు పూర్తిగా కాకుండా సీతారామ ప్రాజెక్టు పని చేయటం సాధ్యం కాదని వారన్నారు కాలువలు కూడా పూర్తి కాలేదని ఎనిమిది పంపోజల నిర్మాణం పూర్తి కాకుండా నీరు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు జల వనరుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ 2028 ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని వారన్నారు 2028 నాటికి పూర్తయ్య ప్రాజెక్టుకి ఇప్పుడు ప్రారంభోత్సవం ఎందుకు చేస్తున్నారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని వారి ప్రశ్నించారు ప్రాజెక్టు ఆయకట్టు మరొక్కసారి పరిశీలించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకి వర్తించే విధంగా రూపకల్పన చేయాలని వారు పేర్కొన్నారు ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి కాకుండా ప్రారంభిస్తే ఉమ్మడి జిల్లా ప్రజలకి సమాధానం చెప్పాలని వారన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య కున్సోధర్మ కొండబోయిన వెంకటేశ్వర్లు ఊకంటి రవికుమార్ దొడ్డ లక్ష్మీనారాయణ సాంబశివరావు కోవల్ కనకరత్నం సత్యనారాయణ ఈశ్వర్ కాట్రాల్ తిరుపతిరావు శ్రీకాంత్ శంకర్ హిమాని గోవింద్ వజ్రా ఎంకన్న మహేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ నల్లగోపుల్లయ్య శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## 'ఎలిఫెంట్ కాన్ఫ్లిక్ట్ మేనేజ్ మెంట్" సదస్సులో పాల్గొన్న మంత్రి కొండా

### కర్ణాటక రాష్ట్రం సదస్సును చేపట్టడం అభినందనీయం

### అంతరించిపోతున్న వన్యప్రాణుల జాబితాలో ఏనుగులను చేర్చడం మానవ వైఫల్యం

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: ఈ భూమి మనుషులకు మాత్రమే ఆవాసం కాదనీ, సకల జీవులకు ఈ భూమి పై జీవించే హక్కు వుందనే సత్యాన్ని గుర్తించాలని అటవీ, పర్యావరణ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ప్రపంచ ఏనుగు దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగుళూరులో నిర్వహించిన "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ హ్యూమన్-ఎలిఫెంట్ కాన్ఫ్లిక్ట్ మేనేజ్ మెంట్" సదస్సులో అటవీ, పర్యావరణ శాఖామాత్యులు కొండా సురేఖ పాల్గొన్నారు. ఏనుగులు, మనుషుల మధ్య సంఘర్షణ, వాటి సంరక్షణ, నిర్వహణ పై అర్థవంతమైన చర్చ జరిగేందుకు కర్నాటక ప్రభుత్వం ఏనుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సదస్సును చేపట్టడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణ, సహజ వనరుల నిర్వహణ రంగంలో పనిచేస్తున్న అంతర్జాతీయ సంస్థ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (IUCN) ఆసియా ఏనుగులను అంతరించిపోతున్న వన్యప్రాణుల జాబితాలో చేర్చడం మానవ వైఫల్యాన్ని నిరూపిస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. దంతాల కోసం ఏనుగులను క్రూరంగా వేటాడటం, అటవీ భూములు, నీటి వనరుల ఆక్రమణ, అడవుల నిర్మూలనతో ఏనుగులు ఆవాసం కోల్పోయి, ఆహార సేకరణ కోసం వలసపోతూ ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయని మంత్రి ఆవేదనను వ్యక్తం చేశారు. ఏనుగుల ఆవాసాల్లో అటవీసంపదను, నీటి వనరులను మెరుగుపరచడం, ఏనుగులు పంట పొలాల్లోకి, జనావాసాల్లోకి వచ్చినపుడు సంయమనంతో వ్యవహరించడం ద్వారా అవి ప్రమాదాలకు లోనుకాకుండా నివారించవచ్చునని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె. శివ కుమార్, అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి ఖండ్రే, పలు రాష్ట్రాల అటవీ శాఖా మంత్రులు, పలువురు దేశ విదేశాలకు చెందిన అటవీరంగ నిపుణులు, రీసర్చ్ స్కాలర్ లు, పలువురు పౌర సమాజ సంస్థలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధిష్ఠానం పిలుపునిస్తే సమ్మెకు మేము సిద్ధం

వాయిస్ టుడే, కాజీపేట: సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అధిష్టానం పిలుపునిస్తే సమ్మెకు మేము సిద్ధం అని మజ్దూర్ యూనియన్ నాయకులు రాముల సమ్మయ్య తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ డాక్టర్ CH.శంకర రావు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ రథసారథి కామ్రేడ్ రవీందర్ ఇచ్చిన పిలుపుమేరకు కాజీపేట్ నందు టెక్నికల్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ రాముల సమ్మయ్య సారథ్యంలో సోమవారం టెక్నికల్ బ్రాంచ్ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాలో కార్మికులతో కామ్రేడ్ సమ్మయ్య, బ్రాంచ్ చైర్మన్ రాజు, ట్రెజరర్ రాజు కార్మికులందరికీ క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కోవిడ్ సమయంలో నిలిపి వేసిన 18 నెలల డీఏ అరియర్స్ ని వెంటనే రైల్వే కార్మికులందరికీ ఇవ్వాలన్నారు. రెండు సంవత్సరాల సమయం తీసుకునే సెంట్రల్ 8వ వేతన కమీషన్ కోసం వెంటనే కమిటీని నియమించి, గతంలో 7వ పే కమీషన్ లో జరిగిన అలసత్వాన్ని గుర్తుకు చేస్తూ 8 వ వేతన కమీషన్ కమిటిని వెంటనే నియమించి 1జనవరి 2026 లో 8వ పే కమీషన్ కార్మికులు పొందుకునేలా త్వరగా చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న ట్రేడ్ యూనియన్ల ఎన్నికలల్లో కార్మికుల హక్కులకై ఎల్లవేళలా ముందు ఉండే ఎర్ర జెండాని గెలిపించవలసిన, ఆ భాధ్యత కార్మిక వర్గం పై ఉన్నదని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశివ రెడ్డి, హరీష్, రఫీ, లావణ్య, అక్బర్, యూత్ కమిటీ, ఉమెన్ కమిటీ, ఎలక్ట్రికల్, S&T, మెడికల్, C&W కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ బ్రాంచ్ వైస్ చైర్మన్ అక్బర్ ధన్యవాదాలు తెలిపారు.




## విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అంజేసిన వరంగల్ ఎంపీ



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: ASEZ విశ్వవిద్యాలయ విద్యార్థులు "సేవ్ ది ఎర్త్ అనే కార్యక్రమం ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఇటీవల భట్టుపల్లి చెరువు వద్ద 350 మంది ASEZ సభ్యులతో కలసి ఎంపీ డా. కడియం కావ్య 500 మొక్కలు నాటారు. విద్యార్థుల సేవలను గుర్తించి వారిని మరింత ప్రోత్సహిస్తూ సోమవారం ఎంపీ నివాసంలో ASEZ విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఎంపీ డా. కడియం కావ్య ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ ప్రజలను మార్చడం ద్వారా సంతోషకరమైన ప్రపంచాన్ని సృష్టించడం ASEZ లక్ష్యం అని తెలియజేసారు. ASEZ ప్రపంచవ్యాప్తంగా 175 దేశాలలో నేరాల తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతిస్పందన, సమాజ సేవ మరియు విపత్తు ఉపశమనం కోసం కార్యకలాపాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు వారి విలువైన మరియు అద్భుతమైన కృషి మరియు పనితీరుతో ASEZ, వరల్డ్ మిస్సన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ యూనివర్శిటీ ద్వారా వాలంటీర్ గ్రూప్ లద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోను కొనసాగించాలని ఎంపీ డా.కావ్య సూచించారు.



## మహిళ మోర్చ అధ్వర్యంలో తిరంగ మోటార్ బైక్ ర్యాలీ

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంట జాతీయ జెండా ఎగురవేయాలని బిజెపి జిల్లా మహిళ మోర్చ అధ్వర్యంలో సోమవారం తిరంగ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పట్ల ప్రజలకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా బిజెపి మహిళ మోర్చ ఆధ్వర్యంలో హనుమకొండ అదాలత్ నుండి హనుమకొండ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీనీ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ముగింపు సందర్భంగా హనుమకొండ చౌరస్థలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు రత్నా లక్ష్మి, మహిళ మోర్చ నాయకులు ఉష రెడ్డి, శ్రీలత, అంబీర్ కవిత, స్వాతి, అరుణ, ఉమ, తులసి, కవిత, శ్రీదేవి, వాణి, ఉష, సువర్ణ, రజినీ, స్వర్ణలత, లక్ష్మి, సోని, కవిత నాయక్, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, ప్రసాద్,కళ్యాణ్, శ్రావణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్ర సత్యం అన్న 29వ వర్ధంతి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఆగస్టు: 12) పాలమూరు పట్టణ కేంద్రంలో లో మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 29వ వర్ధంతి ఎర్ర సత్యం చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. జిల్లా ఎంపీ డీకే అరుణ, మాట్లాడుతూ.. బిసి సామజిక వర్గ అభ్యున్నతికి ఎర్ర సత్యం సేవలు మరువలేనివి. ఎంపీ డీకే అరుణ అన్నారు. బడుగు వర్గాల ఆశాజ్యోతి దివంగత ఎమ్మెల్యే ఎర్ర సత్యం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు . సోమవారం అయన 29వ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని ఆయన విగ్రహానికి బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు ఆయన రాజకీయ జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఆయన ఎమ్మెల్యే పదవి టైంలో ప్రజలకు ఆపద్బాంధవుడుగా నిలిచిపోయిన వ్యక్తి మహబూబ్నగర్ జిల్లా ఏ మారుమూల గ్రామానికి వెళ్ళిన ఆయన పేరు తెలియని వారు ఉండరు. ఎర్ర సత్యం అన్న చేసిన కృషి, సేవలు మరువలేనివి అన్నారు. సందర్భంగా ఎంపీ డీకే అరుణమ్మ అన్నారు.